# ఉద్భవ

స్త్రీ మరియు పిల్లల సంక్షేమం / స్వేచ్ఛ / హక్కుల మాసపత్రిక

Licensed to post with
payment at RMS, Hyd

Volume : 19 Issue: 9 December 2025 Pages: 72 Rs.10



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం




ఆన్‌లైన్ వేదికగా మహిళలు, బాలికలపై జరుగుతున్న డిజిటల్ హింసను అంతం చేయడమే లక్ష్యంగా యుఎన్ ఉమెన్ తలపెట్టిన 16 రోజుల ప్రచార కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నట్లు సినీ నటి సమంత ప్రకటించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కామెంట్లు,ఆన్‌లైన్ బెదిరింపులు, డీప్ ఫేక్ ఫోటోలు వంటి అనేక రూపాల్లో మహిళలు, బాలికలు హింసకు గురవుతున్నారు. ఈ రకమైన హింస వల్ల వారు మానసికంగా కుంగిపోవడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. డిజిటల్ హింసకు నేను కూడా బాధితురాలినేనని, ఆ బాధ తనకు తెలుసని సమంత తెలిపారు.

United Nations

UNHRC

UN WOMEN



WORLD HUMAN RIGHTS DAY DECEMBER 10

## కనీస మానవ హక్కులు...

# విశ్వశాంతికి దివిటీలు

**UDBHAVA**

Edited, Printed, Published and owned by **Dr. M. Madhava Vasu** and Printed at Saraswathi Printers, Plot No.1, 1-24-21/4, (24-387), Sri Sai Nagar, Lothukunta, Alwal, Secunderabad - 500 015. Telangana and Published at Plot No.1, 1-24-21/4, (24-387), Sri Sai Nagar, Lothukunta, Alwal, Secunderabad - 500 015, Telangana.
Editor : Dr. M. Madhava Vasu,
RNI No: 87195 (APTEL/2005/14638)
Phone: 040-27960130 - Mobile : +91 9848861801
email: madhavvasumanchiraju@gmail.com

AIMS HUMAN RIGHTS SOCIETY SURVEY

స్త్రీ మరియు పిల్లల సంక్షేమం / స్వేచ్ఛ / హక్కుల మాసపత్రిక

Regn. No. 87195 (APTEL/2005/14638)

**Volume:19 Issue: 9 * December 2025 * Pages: 72 Rs.10**

Founder and Editor in Chief

**Dr. M. Madhava Vasu**

M.A., M.H.R., M.Phil (JMC), P.G.H.R., Ph.D., F.D.R. (Nalsar), B.P.R., DEE.

**Advisors:**

**Sri M. Madhusudhan Reddy**
Advocate

**Sri P. Balreddy**
Advocate

**Sri S. Mohan Rao**
Journalist

Kakinada Correspondent :
**Sri D. Venugopal Rao**

# లోపలి పేజీల్లో...


- కనీస మానవ హక్కులు.. విశ్వశాంతికి దివిటీలు 3
- మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన 8
- బాలల హక్కులు 16
- డిజిటల్ హింసను ఐక్యంగా తిప్పికొడదాం 19
- సోషల్ మీడియాను నియంత్రించండి 27
- అత్యాచారాలను మించిన వరకట్న మరణాలు 32
- సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం 34
- మహిళలకు రాజకీయ న్యాయం దిశగా చారిత్రాత్మక అడుగు 37
- తెలంగాణలో ప్రీ స్కూల్ పిల్లలకు పాల పంపిణీ 55
- 25 ఏళ్ల తర్వాత పట్టుబడిన కీచక టీచర్ 60


**UDBHAVA**
Edited, Printed, Published and Owned by **Dr. M. Madhava Vasu**
Published at 1-24-21/4, (24-387), Plot No.1, Sri Sai Nagar, Lothukunta, Alwal, Secunderabad - 500 015, Telangana, India. Phone: 040-27960130 - Mobile : +91 9848861801
email: madhavvasumanchiraju@gmail.com

**UDBHAVA**
Carries proudly the messages of society of all sections of people, especially women and children, downtrodden section of peoples rights and deprivation of any Human Rights to any section of people.

**DISCLAIMER**
The views, opinions and expressions in various ariticles, NGO and are those of Authors, Human Rights Watch, different news papers and PTI are their respective views and stature of UDBHAVA holds no responsibility.

**ACKNOWLEDGEMENT OF THE SOURCE**
The National Human Rights Commission news letters, State Human Rights Commission Reports, Mahila Commission reports, Articles of the News Papers, PTI reports, Monthly Magazines, Books and International Human Rights Watch, Andhra Pradesh and Telangana State Governments Schemes for Women and Children.

సంపాదకీయం

# హక్కుల పుట్టినరోజుకు జేజేలు

ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ - ఏ రకమైన వివక్షకు తావులేకుండా - హక్కులు సంక్రమించిన పండుగ రోజు - డిసెంబర్ 10. మానవ చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయమనే చెప్పాలి. ఏ దేశమైనా ఏ ప్రాంతమైనా ప్రతి వ్యక్తికి హక్కులు ఉంటాయనీ, వాటిని స్వేచ్ఛగా, నిర్భయంగా అనుభవిస్తూ జీవనం సాగించాలని చాటిచెప్పిన రోజు. ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధుల సభ ఆమోదం పొందిన పత్రమే సార్వజనీన మానవ హక్కుల ప్రకటన. ఈ ప్రకటనలో పొందుపరిచిన హక్కులు ఐరాస సభ్య దేశాల్లోని ప్రతి పౌరునికీ సంక్రమిస్తాయి. అయితే ఈ హక్కుల పుట్టినరోజును ఓ పండుగలా జరుపుకోవాల్సిన ప్రపంచ మానవ సమాజం ఎందుకు మిన్నకుండిపోతోంది. జేజేలు పలకాల్సిన వేళ ఎందుకు మౌనంగా ఉండిపోతోంది. ప్రాంతాలు వేరైనా, భిన్న సంస్కృతులు ఉన్నా - హక్కులన్నీ అందరికీ సమానమే. ఐరాస సర్వప్రతినిధుల సభ ఆమోదం పొందిన హక్కులన్నీ నిజంగా మానవాళి అనుభవిస్తుంటే హక్కుల పుట్టినరోజు ఓ పండుగలా జరిగేదేమో. కానీ ప్రపంచం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుంటే మానవుడు అంతగా సంకుచితంగా మారిపోతున్నాడు. దేశాల మధ్య వైషమ్యాలు, ఆధిపత్య పోరు, యుద్ధకాంక్ష హక్కుల అమలుకు అడ్డంకిగా మారిపోతున్నాయి. స్వదేశంలోనే భయం భయంగా బతకలేక వలసల బాట పడుతున్న సమూహాలు కళ్లకు కట్టినట్లు కనపడుతూనే ఉన్నాయి. తుపాకీ చప్పుళ్లు, బాంబుల పేలుళ్లు, మానవ బాంబులు - ఎప్పుడు ఎక్కడ జరుగుతుందోనని మానవాళి భయం గుప్పిట రోజులు వెళ్లదీస్తున్నాయి. గాజాలో వేలాదిమంది చిన్నారులు ఆహారానికి అలమటించడం, తరాలే కనుమరుగయ్యే పరిస్థితి ఎదుర్కోవటం మానవ సమాజానికి నిజంగా సిగ్గుచేటే. మరోపక్క మహిళలు, బాలికలపై డిజిటల్ హింస పతాకస్థాయికి చేరింది. మహిళలు, బాలికలు సమాజంలోనే కాదు, సొంత ఇంటిలోనే శత్రువుల మధ్య జీవించడం బాధాకరం. ఇలాంటి పరిస్థితుల మధ్య హక్కుల పండుగ వచ్చి వెళ్లిపోతూనే ఉంది. అయినా మనిషి ఆశాజీవి. భవిష్యత్తులోనైనా ఈ పుట్టినరోజు పండుగను ప్రపంచ మానవాళి సంతోషంగా జరుపుకునే రోజు వస్తుందని ఆశిద్దాం.




# కనీస మానవ హక్కులు..

# విశ్వశాంతికి దివిటీలు



*“ప్రస్తుత కల్లోలిత ప్రపంచ ఆర్థిక సామాజిక పరిస్థితుల్లో మానవ హక్కులు జీవన మనుగడకు విలువనిచ్చే మార్గనిర్దేశకాలు. అలాగే ఈ అనిశ్చిత పరిస్థితులను అధిగమించేందుకు, విలువల ఆధారిత వ్యవస్థ ఆవిర్భావానికి దోహదం చేసే వెలుగు దివ్వెలు”*

**- ఐరాస మానవ హక్కుల పరిరక్షక విభాగ అధినేత ఓల్కర్ టర్క్**

ఇప్పటివరకు ఎన్నో మానవ హక్కుల ఉద్యమాలు జరిగాయి. ఈ హక్కుల పరిరక్షణ అవసరాన్ని చాటిచెబుతూ అనేక దేశాల్లో హక్కుల కార్యకర్తలు ఉద్యమించారు. గత మూడు సంవత్సరాలుగా యావత్ ప్రపంచ వ్యవస్థ కల్లోలితంగా మారింది. అసమానతలు, సంఘర్షణలు నలుమూలలా పెచ్చరిల్లుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ అవసరం కూడా ఎప్పటికప్పుడు తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ అసమానతలను మరింతగా రగిలించే శక్తులు బయలుదేరాయి. సామాజిక విచ్ఛిన్నత, దేశాలమధ్య వైరుధ్యాలను సృష్టించడమే ధ్యేయంగా ఈ సంకుచిత శక్తులు పనిచేస్తున్నాయని చెప్పటానికి కళ్లకు కట్టే ఎన్నో

*ప్రతి ఏటా డిసెంబర్ 10న యావత్ ప్రపంచం మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. మానవ జీవన సౌరభానికి, విలువల ఆధారిత జీవన సుగంధానికి ప్రాథమిక హక్కులతో పాటు మనిషి విలువను పెంచే ప్రతి అంశమూ సమున్నతమే. ప్రస్తుత కల్లోలిత పరిస్థితుల నేపథ్యంలో ఐరాస చేపట్టిన విశ్వజనీన మానవ హక్కుల ప్రకటనలోని అంశాల ప్రాధాన్యత మరింతగా పెరిగింది. మానవ హక్కులంటే కేవలం జీవిత స్వేచ్ఛ మాత్రమే కాదు, సామాజిక విలువలను పెంచే ఎన్నో అంశాలు దీనితో ముడిపడి ఉన్నాయి.*

దృష్టాంతాలు వెలుగు చూస్తున్నాయి. ఈ విపరీత ధోరణులను వైరుధ్యమయ పరిస్థితులను అరికట్టాల్సిన గురుతర బాధ్యత మానవ హక్కుల పరిరక్షణకు ప్రయత్నించే అన్ని దేశాలపైనా, అన్ని వ్యవస్థలపైనా ఉంది. ఇందుకు కేవలం ప్రవచనాలతో కాలక్షేపం చేయటం వల్ల వ్యవస్థీకృత మార్పులు అసాధ్యం. మానవ హక్కుల ఆవశ్యకతను చాటిచెప్పే రీతిలో 1945 నాటి ఐరాస చార్టర్‌లో పొందుపరిచిన మార్గనిర్దేశాలను మరింత సంఘటితంగా అమలు చేయడమే తక్షణావసరం. ప్రస్తుత సవాళ్లమయ పరిస్థితులను అధిగమించడానికి వ్యవస్థాగతంగా అన్ని అభ్యుదయ శక్తులు సంఘటితం కావాలి. మరింతగా మానవ హక్కుల అవసరాన్ని చాటిచెప్పటం ద్వారా ఈ సవాళ్లను అధిగమించాల్సిన అవసరం ఉంది. మానవహక్కులంటే ప్రతి మనిషి హుందాగా జీవించగలిగే, స్వేచ్ఛాయుతంగా మనుగడ సాగించగలిగే ప్రాథమిక హక్కులను మరింత సమన్వయంగా ఆవిష్కరించడమే వాటి ప్రాధాన్యతను సామాజిక అవసరాల దృష్టికోణంలో మరింత సమర్థవంతంగా, శక్తియుతంగా అమలుచేసే ప్రక్రియను బలోపేతం చేయటమే. ప్రతి ఏటా డిసెంబర్ 10న యావత్ ప్రపంచం మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. మానవ జీవన సౌరభానికి, విలువల ఆధారిత జీవన సుగంధానికి ప్రాథమిక హక్కులతో పాటు మనిషి విలువను పెంచే ప్రతి అంశమూ సమున్నతమే. ప్రస్తుత కల్లోలిత పరిస్థితుల నేపథ్యంలో ఐరాస చేపట్టిన విశ్వజనీన మానవ హక్కుల ప్రకటనలోని అంశాల ప్రాధాన్యత మరింతగా పెరిగింది. మానవ హక్కులంటే కేవలం జీవిత స్వేచ్ఛ మాత్రమే కాదు, సామాజిక విలువలను పెంచే ఎన్నో అంశాలు దీనితో ముడిపడి ఉన్నాయి. ముఖ్యంగా సమానత, న్యాయపాలన, స్వేచ్ఛ, హుందాతనంతో కూడిన జీవన విధానం అన్నవి మానవ హక్కులలో అవిభాజ్యమైన భాగాలు. వీటిని మనం ఎంతగా పెంపొందిస్తే విలువలే పునాదిగా స్వేచ్ఛాయుత జీవనమే జీవన సోపానంగా సామాజిక వాతావరణం పరిఢవిల్లుతుంది. మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమం, అలాగే దానితో ముడిపడిన మౌలిక జీవన అంశాలు ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు

అనుగుణంగా పరిపుష్టిని సంతరించుకోవాలి. కేవలం వాగ్దానాలు చేసినంత మాత్రాన, హక్కుల పరిరక్షణకు నిబద్ధతతో కూడిన విధానాలు చేపడతామని చెప్పినంత మాత్రాన - ఈ సమున్నత వాతావరణం వెల్లూనుకోదు. ఈ వాగ్దానాలు, హామీలు, ప్రమాణాలు వాస్తవిక రీతిలో మన జీవితాల్లో భాగమైనప్పుడే... అనునిత్యం మన మనుగడను తీర్చిదిద్దినప్పుడే... ఇవి సార్థకమవుతాయి. అంటే వ్యక్తిగత చర్యల్లోనూ జీవన విధానంలోనూ ప్రతిఫలించినప్పుడే మానవ హక్కులు ఎప్పటికప్పుడు తేజోమయం అవుతాయి. ముఖ్యంగా ఈ మానవ హక్కులన్నవి అతి సామాన్యమైన జీవన చర్యలనుంచి అత్యున్నతమైన విలువల ఆచరణ వరకు




విస్తరించినప్పుడే సామాజిక వాతావరణం, మానవ జీవన ఉన్నత మనుగడ మరింతగా బలోపేతం అవుతుంది. అంటే మానవ హక్కుల ఆచరణ అన్నది ఎక్కడినుంచో ఊడిపడేది కాదు. కుటుంబ సభ్యులతో హాయిగా, ఆనందంగా గడపటం మొదలుకొని వార్తాపత్రికలు చదవటం, నచ్చిన ఆహారం తీసుకోవటం, స్వేచ్ఛాయుత విహారం, రక్షిత మంచినీటి లభ్యత - ఇవన్నీ కూడా తక్షణ ఆచరణాత్మకతను కోరుకునే కనీస మానవ హక్కులు. వీటన్నింటినీ కూడా ఐక్యరాజ్యసమితి తన నియమావళిలో పొందుపరిచింది. ఇందులోని 25వ అధికరణ - మానవ జీవన ప్రమాణాన్ని నిర్దేశిస్తోంది. అంటే ఆహారం, మౌలిక అవసరాలు, ఆరోగ్యకర వాతావరణ కల్పన ఆవశ్యకతను ఈ అధికరణం నిర్దేశిస్తోంది. అలాగే 19వ అధికరణ - భావ ప్రకటన స్వేచ్ఛను కల్పిస్తోంది. ఈ రకమైన హక్కులకు ఎలాంటి అవరోధం కలగకూడదన్నది ఈ అధికరణం నిర్దేశన. అలాగే 26వ అధికరణ - సమాచార, విద్యా హక్కులకు సంబంధించింది. దీనివల్ల సరైన రీతిలో సమాచారాన్ని సేకరించి అర్థం చేసుకోవటానికి సహేతుక నిర్ణయాలు తీసుకోవటానికి వీలుపడుతుంది. అలాగే 24వ అధికరణ విశ్రాంతి తీసుకునే హక్కును కల్పిస్తోంది. అంటే ఇతరులతో కలిసి సంతోషకర రీతిలో సమయాన్ని వెచ్చించటానికి, అలాగే పదిమందితో కలిసి ఆనందంగా గడపటానికి ఇది తోడ్పడుతుంది. కానీ అత్యంత ప్రాథమికమైన ఈ హక్కులన్నీ సమస్త మానవాళికి

మానవ హక్కులను గగన కుసుమాలుగా కాకుండా ప్రతి మనిషి పొందాల్సిన అవిభాజ్య జీవన విధానాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతి సమాజం నడుం బిగించాలి. ప్రజల్లో అవగాహనను కల్పించడంతో పాటు వారిలో నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కూడా పాదుకొల్పాలి. ఓ సమన్వయ శక్తులుగా సమీకృత కార్యాచరణ దిశగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కేవలం వాగ్దానాలు, ప్రమాణాలతో సరిపెట్టకుండా, గత వైభవాన్ని స్మరించుకుంటూ మనుగడ సాగించకుండా ప్రాథమిక మానవ హక్కులను ప్రతి వ్యక్తి జీవితంతోనూ ఆచరణాత్మక రీతిలో ముడివేయడమే ఈ ఆశయ లక్ష్యం.

అందుబాటులో ఉన్నాయా అన్నది నేటి కల్లోలిత పరిస్థితుల్లో విచ్ఛిన్నకర జీవన వాతావరణంలో ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ఈ వైరుధ్యాలను తొలగించి అసమానతలను పాతరవేస్తూ మౌలిక జీవన హక్కులను బలంగా పాదుకొల్పాలన్నదే ఈ ఉద్యమ సారాంశం. మానవ హక్కులను గగన కుసుమాలుగా కాకుండా ప్రతి మనిషి పొందాల్సిన అవిభాజ్య జీవన విధానాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతి సమాజం నడుం బిగించాలి. ప్రజల్లో అవగాహనను కల్పించడంతో పాటు వారిలో నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కూడా పాదుకొల్పాలి. ఓ సమన్వయ శక్తులుగా సమీకృత కార్యాచరణ దిశగా వీరిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కేవలం వాగ్దానాలు, ప్రమాణాలతో సరిపెట్టకుండా, గత వైభవాన్ని స్మరించుకుంటూ మనుగడ సాగించకుండా ప్రాథమిక మానవ హక్కులను ప్రతి వ్యక్తి జీవితంతోనూ ఆచరణాత్మక రీతిలో ముడివేయడమే ఈ ఆశయ లక్ష్యం. అలాగే వాస్తవ జీవితంలో ప్రతి అంశంలో ఇవి ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. ఇవి కేవలం ఒక వ్యక్తి ద్వారానో, పదిమంది వలనో సాధ్యం కాదు. అంతర్జాతీయ స్థాయిలో సామాజిక మాధ్యమాలన్నీ సమన్వయంతో పనిచేయాలి.

“దైనందిన మానవ హక్కులు” అనే శీర్షికన వీటిని పరివ్యాప్తం చేయాలి. ప్రస్తుత సాంకేతిక సాధనాలన్నింటినీ వినియోగించుకుని ఈ హక్కుల పరివ్యాప్తికి దోహదం చేయాలి. ఇందుకోసం ప్రతి ఒక్కరు క్రియాశీలక భాగస్వామ్యాన్ని పంచుకోవాలి. తమ దైనందిన జీవనంలో అత్యంత ప్రాథమికమైనవి ఏమిటన్నది ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగానూ, సమిష్టిగానూ వ్యక్తీకరించగలిగినప్పుడే, తమ అనుభవాలను, అలాగే ఎదురొంటున్న సమస్యలను వెల్లడించినప్పుడే వాటికో బలమైన గళం ఏర్పడుతుంది. అంతేకాదు, అత్యంత ప్రాథమిక స్థాయిలో మానవ హక్కులు ఏవిధంగా అమలవుతున్నాయి... వీటిని మరింతగా ఆచరణయోగ్యం చేయటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై ఒక అవగాహన

ఏర్పడుతుంది. "దైనందిన మానవ హక్కులు" అన్న భావన ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను తెలియజేయటానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ప్రభావాన్ని, దానితో ముడిపడిన ఉన్నత జీవన విలువలను ఇది చాటిచెబుతుంది.

మానవ హక్కులను కేవలం జీవన విధానంగా భావించకుండా ప్రతి ఒక్కరికీ వీటి అవసరాన్ని తెలియజేయాలి. అంటే ఇది ఒక సమష్టి బాధ్యత. కేవలం చట్టాలు విధానాల బలమే కాదు. మన దైనందిన జీవన అంశాలు, కార్యాచరణ కూడా ఈ హక్కుల పరిపుష్టికి తోడ్పడతాయి. మానవ హక్కులను సాధించాలంటే సాధికారత అత్యవసరం. ఈ సాధికారతతోనే ప్రస్తుత ప్రస్తుత అనిశ్చితిని అధిగమించగలిగే శక్తిని మానవాళి సంతరించుకుంటుంది.

ప్రస్తుతం యుద్ధోన్మాదం ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో పెచ్చరిల్లుతోంది. లక్షలాదిమంది దిక్కుతోచని రీతిలో నిరాశ్రయులవుతున్నారు. వైషమ్యాలు రగులుకుని అవి అనిశ్చితికి ఎడతెరగని తారతమ్యాలకు దారితీస్తున్నాయి. వీటన్నింటినీ అధిగమించాలంటే వైరుధ్యాలను రూపుమాపి జీవన వైభవాన్ని, మానవ హక్కులను మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దాలి. మన బలాన్ని వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థాగతంగా చాటిచెప్పాలి. ఇందుకోసం ఆర్థిక, రాజకీయ, వ్యూహాత్మక మద్దతును క్రోడీకరించుకోవటం ద్వారా మానవ హక్కులను మరింత శక్తివంతమైన సాధనాలుగా తీర్చిదిద్దాలి. ప్రస్తుత అనిశ్చితిలో వీటిని శాంతి దివ్వెలుగా, వైషమ్య చీకట్లను తరిమికొట్టే కాంతిపుంజాలుగా మార్చాలి. ఈ లక్ష్యాన్ని ఎంతగా శక్తివంతం చేయగలిగితే... దానికి వ్యక్తిగత ఆశయాలను, లక్ష్యాలను చేర్చగలిగితే అంతగానూ ప్రపంచం శాంతిమయం అవుతుంది. వైషమ్యాలు - వైరుధ్యాలు, అనిశ్చితి - అసమానతలు తొలగిపోయి ఈ విశ్వం శాంతికి సోపానం అవుతుంది. ఒక అడుగుతోనే ప్రపంచ గమనం మొదలైనట్టు ప్రాథమిక మానవ హక్కుల సాధన ద్వారా అత్యున్నతమైన మానవ విలువల శిఖరాన్ని అధిరోహించగలుగుతాం. ఇది నువ్వు - నేను అన్నదానితో కాకుండా మనం అన్న సమష్టి భావనతోనే మొదలుపెట్టాలి. ఈ కనీస మానవ హక్కులను వాడవాడలా విస్తరించి విశ్వజనీన జీవన సోపానాలుగా మార్చాలి.

ప్రస్తుతం యుద్ధోన్మాదం ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో పెచ్చరిల్లుతోంది. లక్షలాదిమంది దిక్కుతోచని రీతిలో నిరాశ్రయులవుతున్నారు. వైషమ్యాలు రగులుకుని అవి అనిశ్చితికి ఎడతెరగని తారతమ్యాలకు దారితీస్తున్నాయి. వీటన్నింటినీ అధిగమించాలంటే వైరుధ్యాలను రూపుమాపి జీవన వైభవాన్ని, మానవ హక్కులను మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దాలి. మన బలాన్ని వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థాగతంగా చాటిచెప్పాలి.

# మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన

మానవ కుటుంబంలోని సభ్యులందరి స్వాభావిక గౌరవం మరియు సమానమైన మరియు విడదీయరాని హక్కులను గుర్తించడం ప్రపంచంలో స్వేచ్ఛ, న్యాయం మరియు శాంతికి పునాది అయితే, మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం మరియు ధిక్కారం ఫలితంగా మానవజాతి యొక్క మనస్సాక్షిని ఆగ్రహానికి గురిచేసే అనాగరిక చర్యలు జరిగాయి. మరియు మానవులు వాక్ స్వాతంత్ర్యం మరియు విశ్వాసం మరియు భయం మరియు కొరత నుండి స్వేచ్ఛను ఆస్వాదించే ప్రపంచం రావడం సామాన్య ప్రజల అత్యున్నత ఆకాంక్షగా ప్రకటించబడింది. నిరంకుశత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు చివరి ప్రయత్నంగా మనిషిని బలవంతం చేయకపోతే, మానవ హక్కులను చట్ట పాలన ద్వారా రక్షించడం చాలా అవసరం.

దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల అభివృద్ధిని ప్రోత్సహించడం చాలా అవసరం అయినప్పటికీ, ఐక్యరాజ్యసమితి ప్రజలు చార్టర్లో ప్రాథమిక మానవ హక్కులు, వ్యక్తి యొక్క గౌరవం - విలువ మరియు పురుషులు - మహిళల సమాన హక్కులపై తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. సామాజిక పురోగతిని, మెరుగైన జీవన ప్రమాణాలను ప్రోత్సహించాలని నిశ్చయించుకున్నారు.

ఐక్యరాజ్యసమితి సహకారంతో, మానవ హక్కులు మరియు ప్రాథమిక స్వేచ్ఛల పట్ల సార్వత్రిక గౌరవం మరియు పాటించడాన్ని ప్రోత్సహించడానికి సభ్య దేశాలు తమను తాము ప్రతిజ్ఞ చేసుకున్నప్పటికీ, ఈ ప్రతిజ్ఞను పూర్తిగా నెరవేర్చడానికి ఈ హక్కులు మరియు స్వేచ్ఛలపై సాధారణ అవగాహన చాలా అవసరం.

మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను జనరల్ అసెంబ్లీ అన్ని ప్రజలకు మరియు అన్ని దేశాలకు సాధించిన ఒక సాధారణ ప్రమాణంగా ప్రకటిస్తుంది. ఈ ప్రకటనను నిరంతరం

దృష్టిలో ఉంచుకుని, సమాజంలోని ప్రతి వ్యక్తి మరియు ప్రతి వ్యవస్థ, ఈ హక్కులు మరియు స్వేచ్ఛలకు గౌరవాన్ని పెంపొందించడానికి బోధన మరియు విద్య ద్వారా కృషి చేయాలి. ప్రగతిశీల చర్యల ద్వారా, జాతీయ మరియు అంతర్జాతీయ, సభ్య దేశాల ప్రజలలో మరియు వారి అధికార పరిధిలోని భూభాగాల ప్రజలలో వారి సార్వత్రిక మరియు సమర్థవంతమైన గుర్తింపు, ఆచారాన్ని భద్రపరచడానికి వీటి అమలు చాలా ముఖ్యం.

# ఏ ఆర్టికల్ ఏం చెబుతోంది?

ఆర్టికల్ 1

మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, సమానత్వం లభిస్తాయి. గౌరవం, హక్కుల విషయంలో అందరూ సమానులే. మనుషులందరికీ సొంత ఆలోచన, అంతః చేతన ఉంటాయి. ఒకరితో మరొకరు సోదరభావంతో మెలగాలి.

ఆర్టికల్ 2

ఈ పత్రంలోని అన్ని హక్కులూ, స్వేచ్ఛలూ ప్రతి ఒక్కరికీ ఉంటాయి. జాతి, రంగు, లింగం, భాష, మతం లాంటి అంశాల ప్రాతిపదికగాగాని, రాజకీయ నేపథ్యంవల్లగాని, భిన్నాభిప్రాయం వల్లగాని, జాతీయ లేదా సామాజిక మూలాలవల్లగాని, సంపదలో వ్యత్యాసాలవల్లగాని, పుట్టుక లేదా ఇతర ప్రాతిపదికల వల్లగాని వివక్ష చూపడానికి వీల్లేదు. వ్యక్తులను వారి దేశం లేదా భూభాగం రాజకీయ/అంతర్జాతీయ హోదా ఏమిటనేదాని ప్రాతిపదికగా ఎలాంటి వివక్షా చూపరాదు.

ఆర్టికల్ 3

జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, స్వీయ భద్రతా హక్కు ప్రతి మనిషికీ ఉంటాయి.

ఆర్టికల్ 4

ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వాన్ని, బానిస వ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలి.

ఆర్టికల్ 5

ఎవ్వరినీ చిత్రహింసలకు గురిచేయరాదు. ఎవ్వరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదు.

ఆర్టికల్ 6

ప్రతి చోట చట్టం ముందు వ్యక్తిగా గుర్తింపు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఆర్టికల్ 7

చట్టం ముందు అందరూ సమానులే. ఎలాంటి వివక్షా లేకుండా చట్టపరమైన రక్షణ పొందే హక్కు అందరికీ ఉంది. ఈ డిక్లరేషన్‌కు విరుద్ధంగా, ఎలాంటి వివక్షకు గురికాకుండా అందరికీ సమానమైన రక్షణ ఉంటుంది.

ఆర్టికల్ 8

రాజ్యాంగం, లేదా చట్టం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే చర్యల విషయంలో సంబంధిత జాతీయ ట్రిబ్యునల్ నుంచి పరిష్కారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఆర్టికల్ 9

ఎవ్వరినీ ఏకపక్షంగా అరెస్టు చేయడానికిగాని, నిర్బంధించడానికిగాని, ప్రవాసానికి పంపించడానికిగాని వీల్లేదు.

ఆర్టికల్ 10

క్రిమినల్ నేరాభియోగాలపైగాని, తన హక్కులను, బాధ్యతలను నిర్ణయించే విషయంలోగాని స్వతంత్ర, నిష్పాక్షిక ట్రైబ్యునల్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక, బహిరంగ విచారణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉంది.

ఆర్టికల్ 11

(1) శిక్షార్హమైన నేరాభియోగాన్ని ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరూ, బహిరంగ విచారణలో చట్ట ప్రకారం దోషిగా తేలే వరకు నిర్దోషిగానే భావించాలి. ఈ మేరకు ఆ వ్యక్తికి హక్కు ఉంది. ఈ విచారణలో, తనను తాను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని హామీలూ వ్యక్తికి ఉంటాయి.

(2) ఎవరైనా వ్యక్తి చేసిన తప్పిదం లేదా పని - అది జరిగిన సమయానికి జాతీయ, లేదా అంతర్జాతీయ చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం కాకపోతే, ఆ వ్యక్తిని శిక్షార్హమైన నేరంలో దోషిగా ప్రకటించడానికి వీల్లేదు. శిక్షార్హమైన నేరం జరిగినప్పుడు వర్తించే శిక్ష కన్నా తీవ్రమైన శిక్షను విధించడానికి కూడా వీల్లేదు.

ఆర్టికల్ 12

ఏ ఒక్కరి వ్యక్తిగత గోప్యత, కుటుంబం, ఇల్లు, ఉత్తర ప్రత్యుత్తర విషయాల్లో ఏకపక్షంగా జోక్యం చేసుకోవడానికిగాని, గౌరవ ప్రతిష్ఠలపై దాడి చేయడానికిగాని వీల్లేదు. అలాంటి జోక్యం, దాడుల నుంచి చట్టపరమైన రక్షణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఆర్టికల్ 13

(1) దేశంలో స్వేచ్ఛగా తిరిగే, నివసించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

(2) సొంత దేశం నుంచి లేదా ఏ దేశం నుంచి అయినా వెళ్లిపోయే హక్కు, తన దేశానికి తిరిగి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి.

ఆర్టికల్ 14

(1) పీడన నుంచి తప్పించుకొనేందుకు ఇతర దేశాలను ఆశ్రయం అడిగే, పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి.

(2) ఐక్యరాజ్యసమితి సూత్రాలకు, ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలు లేదా రాజకీయేతర నేరాలపై నిజమైన ప్రాసిక్యూషన్ జరిగే సందర్భంలో ఈ హక్కు ఉండకపోవచ్చు.

ఆర్టికల్ 15

(1) ఏదైనా జాతీయతను కలిగి ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

(2) ఎవరికీ ఏకపక్షంగా జాతీయతను తొలగించకూడదు, అలాగే జాతీయతను మార్చుకొనే హక్కును నిరాకరించకూడదు.

ఆర్టికల్ 16

(1) జాతి, జాతీయత లేదా మతం పరిమితులు లేకుండా పెళ్లి చేసుకునేందుకు, కుటుంబాన్ని కలిగి ఉండేందుకు వయోజనులైన మహిళలకు, పురుషులకు హక్కు ఉంది. వివాహం చేసుకొనేటప్పుడు, వివాహ బంధంలో ఉన్న కాలంలో, దీనిని రద్దుచేసుకునేటప్పుడు వారికి సమానమైన హక్కులు ఉంటాయి.

(2) పెళ్లికి ఇద్దరు వ్యక్తుల్లో స్వేచ్ఛాయుత, సంపూర్ణ అంగీకారం ఉంటేనే పెళ్లి చేసుకోవాలి.

(3) సమాజంలో కుటుంబమనేది ఒక సహజమైన, ప్రాథమికమైన భాగం. కుటుంబానికి సమాజం, రాజ్యం రక్షణ కల్పించాలి.

ఆర్టికల్ 17

(1) సొంతంగాగాని, ఇతరులతో కలసి గాని ఆస్తులు కలిగి ఉండేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది.

(2) ఎవరికీ ఏకపక్షంగా ఆస్తిని దూరం చేయడానికి వీల్లేదు.

ఆర్టికల్ 18

స్వేచ్ఛాయుత అంతఃచేతనత్వానికి, స్వేచ్ఛగా ఆలోచించడానికి, మతాన్ని పాటించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. మతాన్ని లేదా విశ్వాసాన్ని మార్చుకొనే హక్కు ఇందులో భాగం. ఒంటరిగాగాని, ఇతరులతో కలిసిగాని, ప్రైవేటుగా గాని, బహిరంగంగా గాని తన మతవిశ్వాసాలను పాటించే, బోధించే స్వేచ్ఛ, పూజించే స్వేచ్ఛ అందరికీ ఉన్నాయి.

ఆర్టికల్ 19

ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా హక్కు ఉంది. ఇతరుల జోక్యం లేకుండా సొంత అభిప్రాయాలు కలిగి ఉండే హక్కు, సరిహద్దులతో సంబంధం లేకుండా ఏ మార్గం నుంచైనా సమాచారం, ఆలోచనలు కోరే, స్వీకరించే హక్కు ఇందులో భాగం.

ఆర్టికల్ 20

(1) స్వేచ్ఛగా శాంతియుతంగా సమావేశమయ్యేందుకు, సంఘంగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది.

(2) ఏదైనా సంఘంలో భాగస్వామి కావాలని ఎవరినీ బలవంతపెట్టడానికి వీల్లేదు.

ఆర్టికల్ 21

ప్రతి ఒక్కరికీ తమ దేశ ప్రభుత్వంలో ప్రత్యక్షంగా లేదా ఎంచుకున్న ప్రతినిధి ద్వారా భాగస్వామ్యమయ్యే హక్కు ఉంది.

(1) ప్రతి ఒక్కరికీ తమ దేశంలో ప్రభుత్వ సేవలను సమానంగా పొందే హక్కు ఉంది.

(2) ప్రభుత్వానికి ప్రజాభీష్టం ప్రాతిపదిక కావాలి. నిర్దేశిత కాలానికి జరిగే నిజమైన ఎన్నికల్లో ఈ ప్రజాభీష్టం వ్యక్తంకావాలి. ఈ ఎన్నికల్లో సార్వజనీన, సమానమైన ఓటు హక్కు ఉంటుంది. రహస్య ఓటింగ్ లేదా దానికి సమానమైన స్వేచ్ఛాయుత ఓటింగ్ నిర్వహించాలి.

ఆర్టికల్ 22

సమాజంలో సభ్యులుగా ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత హక్కు ఉంది. తన గౌరవానికి, తన వ్యక్తిత్వం స్వేచ్ఛగా అభివృద్ధి చెందటానికి ఆవశ్యకమైన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను జాతీయ కృషి, అంతర్జాతీయ సహకారం ద్వారా దేశ వనరులకు అనుగుణంగా సాధించుకునే హక్కు ఉంది.

ఆర్టికల్ 23

(1) ప్రతి ఒక్కరికీ పని చేయడానికి హక్కుంది. స్వేచ్ఛగా కోరుకొన్న ఉపాధిని

పొందడానికి, పనిచేయటానికి న్యాయమైన, అనుకూలమైన పరిస్థితులు పొందడానికి, నిరుద్యోగిత నుంచి రక్షణ పొందటానికి అందరికీ హక్కుంది.

(2) ప్రతి ఒక్కరికీ ఎలాంటి వివక్షా లేకుండా సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉంది.

(3) పని చేసే ప్రతి ఒక్కరికీ తాను, తన కుటుంబం మానవ గౌరవంతో మనుగడ సాగించటానికి హామీ ఇచ్చేలా న్యాయమైన, అనుకూలమైన వేతనం పొందే హక్కు ఉంది. అవసరమైతే ఇతర మార్గాల్లో అదనంగా సామాజిక రక్షణ పొందే హక్కు ఉంది.

(4) ప్రతి ఒక్కరికీ తన ప్రయోజనాలను కాపాడుకోవటం కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేయటానికి, వాటిలో చేరటానికి హక్కు ఉంది.

ఆర్టికల్ 24

ప్రతి ఒక్కరికీ పనిగంటలకు హేతుబద్ధమైన పరిమితిని, నిర్దేశిత కాలానికి వేతనంతో కూడిన సెలవులను పొందే హక్కు, విశ్రాంతి, విరామం తీసుకునే హక్కు ఉన్నాయి.

ఆర్టికల్ 25

(1) ప్రతి వ్యక్తికీ ఆహారం, దుస్తులు, నివాసం, వైద్యసేవలు, ఇతర సామాజిక సేవలు సహా.. తను, తన కుటుంబ ఆరోగ్య, సంక్షేమాలకు తగిన జీవన ప్రమాణం పొందే హక్కు ఉంది. నిరుద్యోగం, అనారోగ్యం, వైకల్యం, వైధవ్యం, వృద్ధాప్యం లేదా తన నియంత్రణలో లేని ఇతర కారణాల వల్ల జీవనోపాధి లేకపోవటం నుంచి భద్రత పొందే హక్కు ఉంది.

(2) మాతృత్వం సమయంలో మహిళలకు, బాల్యదశలో చిన్నారులకు ప్రత్యేక సేవ, సహాయాలు పొందే హక్కు ఉంది. పెళ్లి ద్వారా పుట్టినా, పెళ్లి కాకుండా పుట్టినా చిన్నారులు అందరికీ సమానమైన రక్షణ లభించాలి.

ఆర్టికల్ 26

(1) ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు ఉంది. కనీసం ప్రాథమిక, మౌలిక స్థాయుల్లో అయినా అందరికీ విద్య ఉచితంగా అందాలి. ప్రాథమికవిద్య తప్పనిసరిగా ఉండాలి. సాంకేతిక విద్య, వృత్తినైపుణ్య విద్య అందుబాటులో ఉండాలి. ఉన్నతవిద్య ప్రతిభ ప్రాతిపదికన అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలి.

(2) మానవ వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించేలా, మానవ హక్కులను, మౌలిక స్వాతంత్ర్యాలను గౌరవించేదిగా విద్య ఉండాలి.

(3) తమ పిల్లలకు ఏ తరహా విద్య అందించాలో ఎంచుకునే హక్కు తల్లిదండ్రులకు

ఉంది.

ఆర్టికల్ 27

(1) ప్రతి ఒక్కరికీ సమాజ సాంస్కృతిక జీవనంలో స్వేచ్ఛగా పాలుపంచుకోవడానికి, కళలను ఆస్వాదించడానికి, శాస్త్రీయ పురోగతిలో, వాటి ప్రయోజనాల్లో భాగం పంచుకోవడానికి హక్కు ఉంది.

(2) ప్రతి వ్యక్తికీ తను సృజించిన ఎలాంటి శాస్త్రీయ, సాహిత్య, కళా ఉత్పత్తుల నుంచి లభించే నైతిక, భౌతిక ప్రయోజనాలను పరిరక్షించుకునే హక్కు ఉంది.

ఆర్టికల్ 28

ఈ ప్రకటనలో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా సాకారమయ్యే సామాజిక, అంతర్జాతీయ పరిస్థితులు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఆర్టికల్ 29

తన వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించటం సాధ్యమయ్యే సమాజం పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యతలు కూడా ఉన్నాయి.

(1) ప్రతి ఒక్కరూ తన హక్కులు, స్వాతంత్ర్యాలను వినియోగించుకొనే క్రమంలో- ప్రజాస్వామ్య సమాజంలో ఇతరుల హక్కులు, స్వాతంత్ర్యాలకు తగిన గుర్తింపు, గౌరవం, నైతికత, శాంతిభద్రతలు, సాధారణ సంక్షేమం కోసం చట్టం నిర్దేశించిన పరిమితులకు మాత్రమే లోబడి ఉండాలి.

(2) ఈ హక్కులు, స్వాతంత్ర్యాలను ఏ విధంగానూ ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు, సూత్రాలకు వ్యతిరేకంగా ఉపయోగించరాదు.

ఆర్టికల్ 30

ఈ ప్రకటనలోని ఏ అంశమైనా ఇందులో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాల్లో దేనినైనా ధ్వంసం చేసేందుకు, లేదా ఏమైనా చేసేందుకు ఏ రాజ్యానికీ, సంఘానికీ, వ్యక్తికీ వీలు కల్పిస్తున్నట్లు భావించరాదు.



# మానవ హక్కుల దినోత్సవం.. అవలోకనం

- మానవ హక్కుల దినోత్సవం  10 డిసెంబర్ 2024
- ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులు మరియు స్వేచ్ఛను ప్రోత్సహించడం, రక్షించడం.
- 1948లో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (UDHR)ని
  ఆమోదించిన జ్ఞాపకార్థం
- ఐక్యరాజ్య సమితి తీర్మానం 423 (V)
- మొదటి మానవ హక్కుల దినోత్సవం 10 డిసెంబర్ 1950
- 2024 కోసం థీమ్ - హక్కులతోనే భవితకు ఉద్దీపన
- UDHRలో మానవ హక్కులు 30
- గ్లోబల్ బాడీ - ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (UNHRC)
- జాతీయ సంస్థ - జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC)

## ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (UNHRC)

ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి అనేది ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులను పరిరక్షించే బాధ్యత కలిగిన ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని అంతర్ ప్రభుత్వ సంస్థ. ఇది 2006లో UN మానవ హక్కుల కమిషన్‌ను భర్తీ చేసింది.  ఈ సంస్థ UN జనరల్ అసెంబ్లీచే ఎన్నుకోబడిన 47 సభ్య దేశాలను కలిగి ఉంది.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC)

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ ఆఫ్ ఇండియా అనేది 1993లో భారత రాజ్యాంగం ప్రకారం మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993కి సంబంధించి స్థాపించబడిన ఒక చట్టబద్ధమైన సంస్థ. ఈ కమిషన్ భారతదేశ మానవ హక్కులను రక్షించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులను తీర్మానాలు మరియు సూచనలను అందించడంతోపాటు కమిషన్ నిర్వహిస్తుంది.

# బాలల హక్కులు

ఐక్యరాజ్యసమితి 1989 నవంబరు 20న ఆమోదించిన బాలల హక్కుల ఒడంబడికతో సంక్రమించిన హక్కులు....

1. మనుగడ హక్కు (రైట్ టు సర్వైవల్)

ఆర్టికల్ 6(1) : ప్రతి బాల జీవించే హక్కును కలిగి ఉన్నాడని రాజ్యాలు గుర్తించాలి.

ఆర్టికల్ 6(2) : బాల గరిష్టంగా బ్రతకడానికి, అభివృద్ధి చెందడానికి రాజ్యాలు బాధ్యత వహించాలి.

2. సంరక్షణ హక్కు (రైట్ టు ప్రొటెక్షన్)

ఆర్టికల్ 2(2) : బాలల తల్లిదండ్రులు, చట్టబద్ద సంరక్షకులు, లేదా కుటుంబ సభ్యుల స్థాయి, పనులు, వ్యక్తపరచిన అభిప్రాయాలు, లేక నమ్మకాల కారణంగా ఉండే అన్ని రకాల వివక్ష లేక శిక్ష నుండి రాజ్యాలు బాలను సంరక్షించడానికి తగిన చర్యలను చేపడతాయి.

ఆర్టికల్ 3(2) : బాలలు చక్కగా ఉండటానికి తగిన సంరక్షణ, శ్రద్ధను ప్రభుత్వాలు తీసుకుంటాయి.

ఆర్టికల్ 3(2) : బాలల సంరక్షణలోని సంస్థలు, సేవలు, సౌకర్యాలు నిర్ధారించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకుంటాయి.

ఆర్టికల్ 16(2) : బాలల ఏకాంతం, కుటుంబం, గృహం లేదా ఉత్తర ప్రత్యుత్తరాల విషయాల్లో చట్టవిరుద్ధ చొరబాటు నుండి రక్షణ పొందే హక్కు ఉంది.

ఆర్టికల్ 19 : లైంగిక వేధింపు, దోపిడీతోపాటు శారీరక, మానసిక నష్టం లేక నిర్లక్ష్యం నుండి రక్షణకు ప్రభుత్వాలు తగిన చట్టపరమైన, పరిపాలనా పరమైన, సామాజికపరమైన, విద్యాపరమైన చర్యల్ని తీసుకుంటాయి.

ఆర్టికల్ 23(2), 23(3) : వైకల్యం గల పిల్లలకు ప్రత్యేక చికిత్స, సంరక్షణ ప్రభుత్వాలు అందించాలి.

ఆర్టికల్ 24(1), 24(2): అత్యున్నతమైన ప్రామాణికత గలిగిన ఆరోగ్యాన్ని పొందే అర్హతను కలిగి ఉన్నారు. బాలల సంరక్షణను చూడటంతోపాటు ఆరోగ్యం, విద్య, శిశు మరణాలు తగ్గించడంపై ప్రభుత్వాలు శ్రద్ధ వహించాలి.

ఆర్టికల్ 26 : బాలల సామాజిక భద్రతను గుర్తించి దానిని సాధించడానికి తగిన చర్యలను ప్రభుత్వాలు చేపడతాయి.

ఆర్టికల్ 32(1) : బాలలు ఆర్థిక దోపిడీకి గురికాకుండా ఉండాల్సిన హక్కుని గుర్తించి తగిన చర్యలను ప్రభుత్వాలు చేపడతాయి.

ఆర్టికల్ 33 : మత్తు పదార్థాల చట్ట విరుద్ధ వినియోగం, మత్తు పదార్థాల తయారీ లేదా దొంగ రవాణాలో భాగస్వామ్యులవడం నుండి ప్రభుత్వాలు బాలల్ని కాపాడతాయి.

ఆర్టికల్ 36 : బాలల సంక్షేమానికి సంబంధించిన అన్ని రకాల దోపిడీల నుండి బాలలను ప్రభుత్వాలు కాపాడతాయి.

3. అభివృద్ధి (వికాస) హక్కు (రైట్ టు డెవలప్‌మెంట్)

ఆర్టికల్ 6(1), 6(2) : ప్రతి బాలుడు/బాలిక జీవించే హక్కును కలిగి ఉన్నారు. గరిష్టంగా బ్రతికేలా, అభివృద్ధి చెందేలా ప్రభుత్వాలు చూడాలి.

ఆర్టికల్ 18 : బాలల్ని పెంచే, అభివృద్ధి పర్చే బాధ్యత తల్లిదండ్రులు ఇద్దరికీ ఉందనే సూత్రాన్ని గుర్తించేలా చేయటానికి తగిన చర్యలను చేపడతాయి.

ఆర్టికల్ 27(1) : బాలల శారీరక, మానసిక, నైతిక, సాంఘిక అభివృద్ధి కోసం ప్రామాణికమైన జీవనాన్ని గడిపే హక్కు ఉందని ప్రభుత్వాలు గుర్తించాలి.

ఆర్టికల్ 27(2) : బాలల అభివృద్ధికి తల్లిదండ్రులదే ప్రాథమిక బాధ్యత.

ఆర్టికల్ 27(3) : బాలల సంక్షేమం కోసం తల్లిదండ్రులకి లేదా ఇతరులకి ప్రభుత్వాలు సహాయాన్ని అందిస్తాయి.

4. పాల్గొనే హక్కు (రైట్ టు పార్టిసిపేషన్)

ఆర్టికల్ 12(1) : ప్రభావితం చేసే అన్ని అంశాల్లో తన అభిప్రాయాల్ని స్వేచ్ఛగా వ్యక్తపర్చే అవకాశాన్ని అలా చేయగల సామర్థ్యం గలిగిన బాలలకు ఇవ్వాలి.

ఆర్టికల్ 23(1) : గౌరవం, స్వీయ నిర్భరతను కల్పిస్తూ సముదాయంలో బాల చురుకుగా పాల్గొనగలిగిన పరిస్థితుల్లో శారీరకంగా లేక మానసికంగా వైకల్యం గలిగిన బాలలు సంపూర్ణమైన, చక్కని జీవనాన్ని గడపడాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి.

ఆర్టికల్ 31(2) : బాలలు పరిపూర్ణంగా సాంస్కృతిక, కళాత్మక జీవనంలో పాల్గొనే హక్కుని ప్రభుత్వాలు గౌరవించడం, అభివృద్ధి పరచడంతోపాటుగా అతనికి

సాంస్కృతిక, కళాత్మక, వినోదాత్మక, తీరిక సమయం కృత్యాల్లో పాల్గొనడానికి సరైన, సమాన అవకాశాలను కల్పించాలి.

5. విద్యాహక్కు (రైట్ టు ఎడ్యుకేషన్)

ఆర్టికల్ 28(1) : బాలల విద్యా హక్కుని గుర్తించి బాలలందరికీ నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్యను అందించాలి. వివిధ రకాల మాధ్యమిక, సాధారణ, ఔద్యోగిక, విద్యను అభివృద్ధి పర్చి అందించాలి సరైన ప్రాతిపదికన అందరికీ ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా చూడాలి.

ఆర్టికల్ 28(2) : పాఠశాలలో క్రమశిక్షణ, గౌరవానికి తగినట్లుగా, ఈ ఒప్పందానికి అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలి.

ఆర్టికల్ 28(3) : విద్యకు సంబంధించిన అంశాల్లో, ప్రపంచంలో నిరక్షరాస్యతని తగ్గించే విషయాల్లో, శాస్త్రీయ, సాంకేతిక జ్ఞానంలో, నూతన బోధనా పద్ధతుల్లో దేశాలు సహకరించుకోవాలి.

ఆర్టికల్ 29(1) : బాలల ప్రతిభ, మానసిక, శారీరక సామర్థ్యాలు పూర్తి స్థాయికి అభివృద్ధి చెందాలి. మానవ హక్కుల, ప్రాథమిక స్వాతంత్ర్యాల పరంగా విద్య అభివృద్ధి చెందాలి. స్వేచ్ఛాయుత సమాజంలో బాధ్యతాయుత జీవనం కోసం, స్వేచ్ఛాయుత సమాజంలో బాధ్యతాయుత నైతిక, జాతీయ, మత, ప్రాంతీయ ప్రజలందరితో అవగాహన, శాంతి, సహనం, లింగ సమానత్వం, స్నేహం కలిగి ఉండే భావాన్ని విద్య ద్వారా అభివృద్ధి చెందించాలి. పర్యావరణం గురించిన విద్య ఉండాలి.





# బాలికలు, మహిళలపై డిజిటల్ హింసను

# ఐక్యంగా తిప్పికొడదాం

## నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు

## చైతన్యపరిచే ప్రచార కార్యక్రమాలు

మహిళలు, బాలికలపై హింసకు ప్రతి ముగ్గురిలో ఒకరు గురవుతున్నారు. ఇది ప్రపంచ మానవ హక్కులకు తీవ్ర విఘాతాన్ని కలిగించే అత్యవసర పరిస్థితి పరిస్థితి వంటిది. దీన్ని నిరోధించాల్సిన తక్షణ అవసరం ఏర్పడింది. ఇప్పటి వరకు మహిళల హక్కులపై అత్యంత ప్రగతిశీల అంతర్జాతీయ ఒప్పందాలలో ఒకటైన బీజింగ్ డిక్లరేషన్ మరియు ప్లాట్‌ఫాం ఫర్ యాక్షన్ యొక్క 30వ వార్షికోత్సవాన్ని ప్రపంచం జరుపుకుంటున్న వేళ ప్రమాదకర స్థాయికి చేరుతున్న డిజిటల్ హింసను సమష్టిగా ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ యునైట్-2025 ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. మరోపక్క లింగ సమానత్వానికి డిజిటల్ భద్రత సవాలుగా మారుతున్నందున దీనిని దీటుగా ఎదుర్కొనేందుకు మహిళలు, బాలికలను కార్యోన్ముఖులను చేసేందుకు ఐక్యరాజ్య సమితి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం -2025 సందర్భంగా ఐక్యరాజ్య సమితి ఈ ప్రత్యేక కార్యక్రమానికి పిలుపునిచ్చింది.

మరణ బెదిరింపుల తర్వాత రాయడం మానేసే జర్నలిస్టులు, తమ కుటుంబాలను రక్షించుకోవడానికి తమ ఖాతాలను తొలగించే కార్యకర్తలు, తమ గొంతులు దొరకకముందే విశ్వాసం కోల్పోయిన బాలికలు, వేధింపులకు గురైన, అత్యాచారానికి గురైన లేదా చంపబడిన మహిళలు - ఇలాంటి హాని ఆన్‌లైన్‌లోనే జరగవచ్చు. దాని ప్రభావం

మరణ బెదిరింపుల తర్వాత రాయడం మానేసే జర్నలిస్టులు, తమ కుటుంబాలను రక్షించుకోవడానికి తమ ఖాతాలను తొలగించే కార్యకర్తలు, తమ గొంతు వినకముందే విశ్వాసం కోల్పోయిన బాలికలు, వేధింపులకు గురైన, అత్యాచారానికి గురైన లేదా చంపబడిన మహిళలు – ఇలాంటి హాని ఆన్‌లైన్‌లోనే జరగవచ్చు. దాని ప్రభావం ఎంతో దారుణంగా, బాధాకరంగా ఉంటుంది. ఇళ్ళు, కార్యాలయాలే కాదు... యావత్ ప్రపంచ సమాజాలలోకి చొచ్చుకుపోతుంది.



ఎంతో దారుణంగా, బాధాకరంగా ఉంటుంది. ఇళ్ళు, కార్యాలయాలే కాదు... యావత్ ప్రపంచ సమాజాలలోకి చొచ్చుకుపోతుంది. మహిళలపై హింసను అంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా మహిళా సంస్థలను కార్యక్రమాలను మూసివేయడానికి, తగ్గించమని బలవంతం చేస్తున్న సమయంలో ఇది జరుగుతుండటం గమనార్హం. స్త్రీలపై ద్వేషపూరిత భావాలు, వాటిని వ్యాప్తిచేసే పురుషాధిపత్య సమూహాలు ఈ దుర్వినియోగానికి ఆజ్యం పోస్తున్నాయి. తప్పుడు సమాచారంతో పాటు ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయి. ఈ విషపూరిత ఆలోచనలు వైరల్ అయినప్పుడు, అవి మొత్తం తరాలు మహిళలు మరియు బాలికలను ఎలా చూస్తాయో మరియు ఎలా వ్యవహరిస్తాయో చెప్పనక్కరలేదు.

## ఎలాంటి చర్యలు తీసుకోవాలి

- మెరుగైన చట్టాలు మరియు అమలు ద్వారా నేరస్థులను జవాబుదారీగా ఉంచాలి.

- సురక్షితమైన ఆన్‌లైన్ స్థలాలను సృష్టించడానికి, హానికరమైన కంటెంటును త్వరగా తొలగించడానికి మరియు దుర్వినియోగ నివేదికలకు ప్రతిస్పందించడానికి ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా టెక్ కంపెనీల ఏర్పాటును పెంచాలి.

- మహిళా హక్కుల సంస్థలు మరియు ఉద్యమాలకు నిధులు సమకూర్చడంతో పాటు ప్రాణాలతో బయటపడిన వారికి భరోసా కల్పించాలి.

- డిజిటల్ అక్షరాస్యత మరియు మహిళలు / బాలికలకు ఆన్‌లైన్ భద్రతా శిక్షణ

మరియు విషపూరిత ఆన్‌లైన్ సంస్కృతులను సవాలు చేసే కార్యక్రమాల ద్వారా నివారించవచ్చు. సురక్షిత డిజిటల్ ప్రదేశాలను తిరిగి పొందడానికి మరియు సాంకేతిక సమానత్వాన్ని శక్తివంతం చేసే భవిష్యత్తును పొందడానికి ఇది సమయం.

## డిజిటల్ దుర్వినియోగం అంటే ఏమిటి?

మహిళలు, బాలికలను వెంటాడటానికి, వేధించడానికి డిజిటల్ సాధనాలు ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయి. ఇందులో ఇవి ఉంటాయి -

- ఇమేజ్-ఆధారిత దుర్వినియోగం
- సైబర్ బెదిరింపులు, ట్రోలింగ్ మరియు ఆన్‌లైన్ బెదిరింపులు.
- ఆన్‌లైన్ వేధింపులు మరియు లైంగిక వేధింపులు.
- డీప్ఫేక్ అశ్లీలత మరియు తారుమారు చేయబడిన చిత్రాలు, వీడియోలు లేదా ఆడియో వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సృష్టించిన డీప్‌ఫేక్‌లు.
- సోషల్ మీడియాలో ద్వేషపూరిత ప్రసంగం మరియు తప్పుడు సమాచారం.
- డాక్సింగ్-ప్రైవేట్ సమాచారాన్ని ప్రచురించడం.
- ఒకరి కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఆన్‌లైన్ స్టాకింగ్ లేదా నిఘా/ట్రాకింగ్.
- ఆన్‌లైన్ వస్త్రధారణ మరియు లైంగిక దోపిడీ.

ఈ చర్యలు కేవలం ఆన్‌లైన్‌లోనే జరగవు. అవి తరచుగా నిజ జీవితంలో బలవంతం, శారీరక వేధింపులు మరియు మహిళలు / బాలికల హత్య వంటి ఆఫ్‌లైన్ హింసకు (ఐఆర్ఎల్) దారితీస్తాయి. ఈ హాని దీర్ఘకాలికంగా ఉంటుంది మరియు ఎక్కువ కాలం పాటు ప్రాణాలతో బయటపడినవారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

డిజిటల్ హింస అన్ని రంగాలలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా టార్గెట్ అవుతున్నారు. కానీ ముఖ్యంగా కార్యకర్తలు, పాత్రికేయులు, రాజకీయాలలో మహిళలు, మానవ హక్కుల రక్షకులు మరియు యువతులు, ప్రముఖ వ్యక్తులను లక్ష్యంగా సాగుతుంది.

జాతి, వైకల్యం, లింగ గుర్తింపు లేదా లైంగిక ధోరణితో సహా వివక్ష యొక్క విభజన రూపాలను ఎదుర్కొంటున్న మహిళలపై ఈ ప్రభావం మరింత ఘోరంగా ఉంటుంది.

## 2025 యూనిట్ ప్రచారం దేనికి పిలుపునిస్తుంది?

డిజిటల్ దుర్వినియోగాన్ని అంతం చేయడానికి సమష్టి కృషి జరగాలి. 16 రోజుల క్రియాశీలతకు గుర్తుగా, ప్రచారం ఈ క్రింది వాటిని కోరుతోంది -

- డిజిటల్ హింసను నేరంగా పరిగణించే, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించే, సాంకేతిక

రంగ జవాబుదారీతనాన్ని బలోపేతం చేసే చట్టాలను ప్రభుత్వాలు ఆమోదించి, అమలు చేయాలి.

- సాంకేతిక కంపెనీలు ప్లాట్ఫామ్ భద్రతను నిర్ధారించడం, హానికరమైన కంటెంటును తొలగించడం, ప్రవర్తనా నియమావళిని అమలు చేయడం, పారదర్శక నివేదికలను ప్రచురించడం.

- మహిళలపై హింసను అంతం చేయడానికి పనిచేసే స్త్రీవాద సంస్థలకు మరియు డిజిటల్ హక్కుల న్యాయవాదులకు నిధులు సమకూర్చేందుకు దాతలు ముందుకు రావాలి.

- ప్రాణాలతో బయటపడిన వారికి మద్దతు ఇవ్వడం మరియు హానికరమైన ఆన్‌లైన్ నిబంధనలను సవాలు చేయడం.

- నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు, ఆన్‌లైన్‌లో భద్రత మరియు న్యాయాన్ని ప్రోత్సహించడానికి కనిపించే మరియు సాహసోపేతమైన కార్యకలాపాలను నిర్వహించాలి.

- ఈ ఏడాది నిర్వహించే ప్రచారం నుండి సమాచారాన్ని తెలుసుకోవడం, అందరికీ తెలియజేయడం, లింగ ఆధారిత హింస నుండి ప్రాణాలతో బయటపడిన వారికి మద్దతు ఇచ్చే స్థానిక సంస్థలకు మద్దతు ఇవ్వడం, డిజిటల్ భద్రతా సమావేశాలను నిర్వహించడం / పాల్గొనడం, మహిళలు మరియు బాలికలపై డిజిటల్ హింసను తిరస్కరించే మరియు



నిరోధించే పురుష మిత్రత్వ ప్రచారాలకు మద్దతు ఇవ్వడం, మెరుగైన చట్టాలు - విధానాలను అవలంబించడానికి ప్రభుత్వాలు మరియు సంస్థలను ప్రోత్సహించడం. ఆశ మరియు హింస లేని భవిష్యత్తుకు చిహ్నమైన నారింజ రంగును ధరించడం లేదా ప్రదర్శించడం.

# మహిళలపై హింస నిర్మూలనకు సమష్టి కృషి అవసరం

మహిళలపై లింగపరమైన హింస అనేది సామాజిక, ఆర్థిక మరియు ఆరోగ్య పరమైన అనేక సమస్యలకు దారితీస్తుంది. దీన్ని కేవలం వ్యక్తిగత అనుభవంగా కాకుండా, సమాజంలోని అన్ని కోణాలకు హానికరమైన అంశంగా పరిగణించాలి. హింస కారణంగా మహిళలు శారీరక, మానసిక, మరియు సామాజికంగా అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇవి వారి స్వతంత్రత, న్యాయానికి అడ్డంకిగా మారుతాయి. ప్రభుత్వాలు, సివిల్ సొసైటీ సంస్థలు, అనేక అంతర్జాతీయ సంస్థలు, యునైటెడ్ నేషన్స్ వంటి సంస్థలు మహిళలపై హింసకు వ్యతిరేకంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

హింస నివారణ, మహిళల శక్తివంతీకరణ, మరియు సమానత్వం కోసం పోరాటం చేస్తాయి. ఈ ఉద్యమం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు అండగా నిలవడాన్ని, అలాగే లింగ ఆధారిత హింసపై చట్టపరమైన మార్పులను ప్రేరేపించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంటుంది. ప్రజలు, యువత, విద్యావంతులైన వారు ఈ ఉద్యమంలో పాల్గొని మహిళలకు మద్దతు ఇస్తూ, సమాజంలో మార్పులు తీసుకురావాలని ప్రేరేపిస్తారు.

మహిళలపై హింస నివారణకు అందరూ కలసి పనిచేయడం అత్యంత అవసరం. ఈ 16 రోజుల ఉద్యమం మనందరికీ మహిళల హక్కులను, సమానత్వాన్ని, మరియు గౌరవాన్ని కాపాడుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

నేటి సమాజములో స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయము, విద్యాపరముగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయి. ఆత్మన్యూనతా భావానికిలోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీటిన్నింటినీ అరికట్టే ప్రయత్నములో 1999 డిసెంబరు 17వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని చేసింది. ప్రతి సంవత్సరము నవంబరు 25న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని ఈ తీర్మాన (తీర్మానము 54/134) సారాంశము.

చారిత్రాత్మకంగా 1960లో డొమైన్ రిపబ్లిక్ లో రాజకీయ కార్యకర్తలైన మిరాబల్ సిస్టర్స్ యొక్క హత్య ఆధారంగా స్త్రీ హింసా వ్యతిరేక దినంగా పాటించడం జరిగింది. ఈ హత్యలు డొమైన్ రిపబ్లిక్ నియంత అయిన రాఫ్టీల్ ట్రుజిల్లో (1930 -1961)చే 1981లో అజ్ఞాపించబడినవి. ఉద్యమకారులు నవంబరు 25న స్త్రీ హింసా వ్యతిరేకత గూర్చి అవగాహన కల్పించుటకు నిర్ణయించారు. 1999 డిసెంబరు 17న అధికారికంగా ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఐక్యరాజ్య సమితి అంతర పార్లమెంట్ సమాఖ్య అన్ని ప్రభుత్వాలకు, అంతర్జాతీయ సంస్థలకు, ఎన్.జి.ఒలకు ఆ రోజున అంతర్జాతీయ కార్యక్రమంగా మహిళలపై జరుగుతున్న హింసా వ్యతిరేక దినంగా పాటించి కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ప్రోత్సహించింది.

# మహిళలపై హింస నిర్మూలనపై ప్రకటన

సమానత్వం, భద్రత, స్వేచ్ఛ, సమగ్రత మరియు మానవులందరి గౌరవానికి సంబంధించి హక్కులు మరియు సూత్రాలను మహిళలకు సార్వత్రికంగా వర్తింపజేయవలసిన అవసరాన్ని ఐక్యరాజ్య సమితి గుర్తించింది. మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన, పౌర మరియు రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక, ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక, మహిళలపై అన్ని రకాల వివక్ష నిర్మూలనపై సమావేశం మరియు హింస మరియు ఇతర క్రూరమైన, అమానవీయ లేదా అవమానకరమైన చికిత్స లేదా శిక్షకు వ్యతిరేకంగా సమావేశం వంటి అంతర్జాతీయ సాధనాలలో ఆ హక్కులు మరియు సూత్రాలు పొందుపరచబడ్డాయి. మహిళలపై అన్ని రకాల వివక్ష నిర్మూలనపై సమావేశాన్ని సమర్థవంతంగా అమలు చేయడం మహిళలపై హింస నిర్మూలనకు దోహదపడుతుందని, ప్రస్తుత తీర్మానంలో పేర్కొన్న మహిళలపై హింస నిర్మూలనపై ప్రకటన ఆ ప్రక్రియను బలోపేతం చేసి, పూర్తి చేస్తుందని గుర్తించింది.

మహిళల పురోగతి కోసం నైరోబీ ఫార్వర్డ్-లుకింగ్ స్ట్రాటజీస్‌లో గుర్తించినట్లుగా, సమానత్వం, అభివృద్ధి మరియు శాంతి సాధనకు మహిళలపై హింస ఒక అడ్డంకి అని ఆందోళన చెందింది, దీనిలో మహిళలపై హింసను ఎదుర్కోవటానికి చర్యల సమితి సిఫార్సు చేయబడింది మరియు మహిళలపై అన్ని రకాల వివక్ష నిర్మూలనపై సమావేశం,

మహిళలపై హింస అనేది మహిళల హక్కులు మరియు ప్రాథమిక స్వేచ్ఛల ఉల్లంఘన అని మరియు ఆ హక్కులు మరియు స్వేచ్ఛలను వారు ఆస్వాదించడాన్ని బలహీనపరుస్తుందని లేదా రద్దు చేస్తుందని ధృవీకరిస్తూ, మహిళలపై హింస విషయంలో

ఆ హక్కులు మరియు స్వేచ్ఛలను రక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో దీర్ఘకాల వైఫల్యం గురించి ఆందోళన చెందుతూ, మహిళలపై హింస అనేది పురుషులు మరియు మహిళల మధ్య చారిత్రాత్మకంగా అసమానమైన అధికార సంబంధాల అభివ్యక్తి అని గుర్తించడం, ఇది పురుషులచే మహిళలపై ఆధిపత్యం మరియు వివక్షకు దారితీసింది మరియు మహిళల పూర్తి పురోగతిని నివారించడానికి దారితీసింది, మరియు మహిళలపై హింస అనేది కీలకమైన సామాజిక యంత్రాంగాలలో ఒకటి, దీని ద్వారా పురుషులతో పోలిస్తే మహిళలు అణచివేత స్థానానికి బలవంతం చేయబడతారు,

మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, స్వదేశీ మహిళలు, శరణార్థ మహిళలు, వలస మహిళలు, గ్రామీణ లేదా మారుమూల సమాజాలలో నివసిస్తున్న మహిళలు, నిరాశ్రయులైన మహిళలు, సంస్థలలో లేదా నిర్బంధంలో ఉన్న మహిళలు, ఆడపిల్లలు, వికలాంగ మహిళలు, సాయుధ సంఘర్షణ పరిస్థితులలో వృద్ధ మహిళలు మరియు మహిళలు వంటి కొన్ని మహిళల సమూహాలు ముఖ్యంగా హింసకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

24 మే 1990 నాటి ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ తీర్మానం 1990/15 కు అనుబంధం యొక్క పేరా 23లోని ముగింపును గుర్తుచేసుకుంటూ, కుటుంబం మరియు సమాజంలో మహిళలపై హింస విస్తృతంగా ఉందని మరియు ఆదాయం, తరగతి మరియు సంస్కృతికి అడ్డంగా ఉందని గుర్తించడం దాని సంఘటనలను తొలగించడానికి అత్యవసర మరియు ప్రభావవంతమైన చర్యల ద్వారా సరిపోలాలి,

1991 మే 30 నాటి ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ తీర్మానం 1991/18 ను కూడా గుర్తుచేసుకున్నారు, దీనిలో మహిళలపై హింస సమస్యను స్పష్టంగా పరిష్కరించే అంతర్జాతీయ సాధనం కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది.  మహిళలపై హింస సమస్య యొక్క స్వభావం, తీవ్రత మరియు పరిమాణంపై ఎక్కువ దృష్టిని ఆకర్షించడంలో మహిళా ఉద్యమాలు పోషిస్తున్న పాత్రను స్వాగతించారు. సమాజంలో చట్టపరమైన, సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక సమానత్వాన్ని సాధించే అవకాశాలు, ఇతర విషయాలతోపాటు, కొనసాగుతున్న మరియు స్థానిక హింస ద్వారా పరిమితం అవుతాయని హెచ్చరించింది. పైన పేర్కొన్న అంశాల దృష్ట్యా, మహిళలపై హింసకు స్పష్టమైన మరియు సమగ్రమైన నిర్వచనం, అన్ని రకాలైన మహిళలపై హింసను నిర్మూలించడానికి వర్తించే హక్కుల గురించి స్పష్టమైన ప్రకటన, వారి బాధ్యతలకు సంబంధించి రాష్ట్రాల నిబద్ధత మరియు మహిళలపై హింసను నిర్మూలించడానికి అంతర్జాతీయ సమాజం యొక్క నిబద్ధత అవసరం.



యుఎన్ ఉమెన్ బాన్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో గైడో డ్యూస్ మేయర్ గ్రేటర్ బాన్, రీమ్ అలబాలి రాడోవన్, యుఎన్ ఉమెన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిమా బాహౌస్

## జర్మనీలో మరో గ్లోబల్ ఆఫీస్‌ను ప్రారంభించిన యుఎన్ ఉమెన్

# లింగ సమానత్వ ప్రయత్నాలు మరింత బలోపేతం

ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం యుఎన్ ఉమెన్ జర్మనీలోని బాన్‌లో తాజాగా మరో గ్లోబల్ ఆఫీస్‌ను ప్రారంభించింది. మహిళల హక్కులు, లింగ సమానత్వం మరియు మహిళలు / బాలికల సాధికారత కోసం ప్రయత్నాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ కార్యాలయం ప్రారంభమైంది. న్యూయార్క్, నైరోబీతో పాటు ఇప్పుడు బాన్ కార్యాలయం యుఎన్ ఉమెన్ మూడు గ్లోబల్ కార్యాలయాలలో ఒకటిగా నిలుస్తుంది. సమన్వయాన్ని మరింతగా పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. "న్యూయార్క్, నైరోబీ మరియు బాన్‌లోని మూడు గ్లోబల్ ప్రదేశాలు యుఎన్ మహిళలను మేము సేవ చేసే సమాజాలకు దగ్గర చేస్తాయి. ప్రతిచోటా మహిళలు, బాలికలందరికీ మెరుగైన, వేగవంతమైన, మరింత సమర్థవంతంగా అందించే మా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయి" అని యుఎన్ ఉమెన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిమా బాహౌస్ అన్నారు.

# సోషల్ మీడియాను నియంత్రించండి

## నిబంధనలు తీసుకురావాలని సుప్రీం ఆదేశం
## కేంద్ర ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు



సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్న కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానెళ్లు ప్రారంభించి.. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం ఎంతో వింతగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారం గురించి ప్రశ్నించడం ద్వారా యూట్యూబర్ రణవీర్ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ ఇది కేవలం అశ్లీలతకు సంబంధించినది మాత్రమే కాదని, సామాజిక మాధ్యమాల్లో యూజర్లు ప్రసారం చేస్తోన్న కంటెంట్‌లోని లోపాలను సైతం ఎత్తిచూపుతోందని తెలిపారు. భావ వ్యక్తకరణ స్వేచ్ఛ అనేది ఒక అమూల్యమైన హక్కు అని అభివర్ణించారు. దానిని వక్రీకరించడం సరికాదని కోర్టుకు ఆయన విన్నవించారు. ఎవరికివారు సొంతంగా ఛానెల్ పెట్టుకుని, ఎవరికీ జవాబుదారీగా ఉండను అనే సంకేతాలు వెళ్తున్నాయని.. ఇది సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పుడు ఎందుకు ఈ తరహా ఘటనలు చోటుచేసుకుంటున్నాయని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. వినియోగదారులు సృష్టించిన సోషల్ మీడియా కంటెంట్‌ను నియంత్రించేలా నిబంధనలు తీసుకురావాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది.


ఇప్పుడు వీళ్ళని ఎవరు కాపాడుతారు
మానవ హక్కుల ద్వారం
ఇప్పుడు మనని ఎవరు కాపాడుతారు?
హక్కులపై అవగాహన..
చైతన్య జ్వాలకు ఆలంబన

# ప్రతి పది నిమిషాలకు
# ఒక మహిళ / బాలిక హత్య
# రక్తసంబంధీకులే హంతకులు

## ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి



మహిళ, బాలికల హత్యలపై ఐక్యరాజ్యసమితి నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. దాదాపు ప్రతీ 10 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక కుటుంబసభ్యుల చేతిలో హత్యకు గురవుతున్నట్లు తేలింది. ఈ మేరకు యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (UNODC), ఐరాస మహిళా విభాగం నివేదికను విడుదల చేశాయి. ప్రపంచవ్యాప్తంగా పదివేల మంది మహిళలు, బాలికల ప్రాణాలు పోతున్నాయని నివేదికలో వెల్లడించారు. "గతేడాది 83,000 మంది మహిళలు, బాలికలు ఉద్దేశపూర్వకంగా హత్యకు గురయ్యారు. అందులో 60 శాతం అంటే 50,000 మంది మహిళలు, బాలికలు వారి సన్నిహిత భాగస్వాములు లేదా కుటుంబ సభ్యుల చేతుల్లో హత్యకు గురయ్యారు. దీని అర్థం దాదాపు ప్రతి 10 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక భాగస్వామి వారి కుటుంబ సభ్యుల చేతిలో హత్యకు గురవుతోంది. దాదాపు సగటున ప్రతిరోజూ 137 మంది మరణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది మహిళలు,

బాలికలకు సొంత ఇల్లే ప్రమాదకరమైన, కొన్నిసార్లు ప్రాణాంతకమైన ప్రదేశంగా మారింది.

మరోవైపు మహిళలపై ఆన్‌లైన్ హింస ముప్పును ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం డైరెక్టర్ సారా హెండ్రిక్స్ ప్రస్తావించారు. డిజిటల్ హింస ఎప్పుడూ ఆన్‌లైన్‌లోనే ఉండదని, అది ఆఫ్‌లైన్‌లోనూ వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు. అటు గతేడాది 11 శాతం పురుష హత్యలు సన్నిహిత భాగస్వాములు లేదా కుటుంబ సభ్యులతో జరిగాయని నివేదికలో వెల్లడైంది. ఈ క్రమంలోనే మహిళ హత్యకు వ్యతిరేకంగా మెరుగైన నివారణ చర్యలు, న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని నివేదిక సూచించింది. ఇవి తీవ్రమైన హింసను వ్యాప్తి చేసే పరిస్థితులకు కారణమవుతాయని హెచ్చరించింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో మహిళలు, బాలికలు తీవ్రమైన హింసకు గురవుతున్నారు. ముఖ్యంగా సన్నిహిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యుడి చేతిలో ఎక్కువగా హత్యకు గరవుతున్నారు. మహిళా హత్య రేటులో ప్రపంచంలో ప్రతి లక్ష మందిలో అత్యధికంగా ఆఫ్రికాలో (3%), అమెరికాలో (1.5%), ఓషియానియా (1.4%), ఆసియా (0.7%), యూరప్ (0.5%)లో జరుగుతున్నాయని అంచనా వేశారు. ఇంకా బయటి వ్యక్తుల వల్ల కూడా మహిళ, బాలిక హత్యలు జరుగుతున్నప్పటికీ దానికి సంబంధించిన డేటా పరిమితంగానే ఉందని తెలిపారు. 2024లో ప్రైవేట్ రంగంలో దాదాపు 50,000 మంది మహిళలు, బాలికలు హత్యకు గురయ్యారు. అంతకుముందు 2023లో ఈ సంఖ్య 51,100గా నమోదు అయింది.

# 12 నెలల్లో లైంగిక హింస బారిన 316 మిలియన్ల మహిళలు

## 12.5 మిలియన్ల బాలికలూ బాధితులే

## ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వెల్లడి

గత 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 316 మిలియన్ల మంది మహిళలు మరియు 12.5 మిలియన్ల కౌమార బాలికలు లైంగిక హింసను ఎదుర్కొన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) విడుదల చేసిన నివేదికలో తెలిపింది. నవంబర్ 25న మహిళలు మరియు బాలికలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవానికి

ముందు నివేదిక విడుదల చేసింది. మహిళలపై హింస ప్రపంచంలోనే అత్యంత నిరంతర మరియు తక్కువగా పరిష్కరించబడిన మానవ హక్కుల సంక్షోభాలలో ఒకటిగా ఉందని మరియు గత రెండు దశాబ్దాలలో తక్కువ పురోగతి సాధించిందని పేర్కొంది. దాదాపు ముగ్గురు మహిళల్లో ఒకరు-ప్రపంచవ్యాప్తంగా 840 మిలియన్ల మంది-వారి జీవితకాలంలో భాగస్వామి లేదా లైంగిక హింసను అనుభవించారు. గత 12 నెలల్లో, 316 మిలియన్ల మంది మహిళలు-15 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో 11 శాతం మంది-సన్నిహిత భాగస్వామి ద్వారా శారీరక లేదా లైంగిక హింసకు గురయ్యారు. సుమారు 12.5 మిలియన్ల కౌమార బాలికలు-15-19 సంవత్సరాల వయస్సు లేదా 16 శాతం-సన్నిహిత భాగస్వామి నుండి శారీరక మరియు/లేదా లైంగిక హింసను ఎదుర్కొన్నారు. సన్నిహిత భాగస్వామి హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉంది, గత రెండు దశాబ్దాలుగా 0.2 శాతం వార్షిక క్షీణత మాత్రమే ఉందని నివేదిక పేర్కొంది. మొదటిసారిగా, ఈ నివేదికలో భాగస్వామి కాకుండా మరొకరిచే లైంగిక హింసకు సంబంధించిన జాతీయ మరియు ప్రాంతీయ అంచనాలు కూడా ఉన్నాయి. 15 సంవత్సరాల వయస్సు నుండి 263 మిలియన్ల మంది మహిళలు భాగస్వామి కాని లైంగిక హింసను అనుభవించారని ఇది కనుగొంది. పరువు, భయం కారణంగా నిపుణుల హెచ్చరిక గణనీయంగా తక్కువగా నివేదించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, “మహిళలపై హింస అనేది మానవత్వం యొక్క పురాతనమైన మరియు అత్యంత విస్తృతమైన అన్యాయాలలో ఒకటి, అయినప్పటికీ కనీసం చర్య తీసుకోని వాటిలో ఒకటి” అని అన్నారు. “జనాభాలో సగం మంది భయంతో జీవిస్తున్నప్పుడు ఏ సమాజం కూడా తనను తాను న్యాయంగా, సురక్షితంగా లేదా ఆరోగ్యంగా చెప్పుకోదు. ఈ హింసను అంతం చేయడం అనేది కేవలం విధానపరమైన విషయం మాత్రమే కాదు, ఇది గౌరవం, సమానత్వం మరియు మానవ హక్కులకు సంబంధించిన విషయం” అని ఆయన అన్నారు. లైంగిక హింసకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాలకు నిధుల కొరతను కూడా ఈ నివేదిక హైలైట్ చేసింది, మానవతా అత్యవసర పరిస్థితులు, సాంకేతిక మార్పులు మరియు పెరుగుతున్న సామాజిక-ఆర్థిక అసమానతలు లక్షలాది మంది మహిళలు, బాలికలకు ప్రమాదాలను మరింత పెంచుతున్నాయని హెచ్చరించింది. సర్వైవర్-కేంద్రీకృత ఆరోగ్యం, చట్టపరమైన మరియు సామాజిక సేవలను బలోపేతం చేయడానికి నివారణ కార్యక్రమాలను పెంచడానికి నిర్ణయాత్మక ప్రభుత్వ చర్య -న నిధులు,  మహిళలు, బాలికల సాధికారత కోసం చట్టాలు మరియు విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని నివేదిక తేల్చిచెప్పింది.




# అత్యాచారాలను మించిన వరకట్న మరణాలు

## ప్రతిరోజూ 19 మంది మహిళలు మృతి

సామాజిక దురాచారంగా వేళ్లూనుకుపోయిన వరకట్న దాహం నేడు హత్యలు చేసే స్థాయికి చేరిపోయింది. కఠిన చట్టాలు ఉన్నా లాభం లేకుండా పోయింది. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ తాజా నివేదికల ప్రకారం, దేశంలో అత్యాచారాల కంటే వరకట్న మరణాలే ఎక్కువ అని వెల్లడించింది. ప్రతిరోజు సగటున 19 మంది మహిళలు వరకట్న దాహానికి బలైపోతున్నారు. 2017- 2022 మధ్య ఏటా 6,516 వరకట్న మరణాలు సంభవించాయి. 2024లో నమోదైన కేసుల్లో 17 శాతం వరకట్న వేధింపుల కేసులే. నేషనల్ క్రైమ్ బ్యూరో

రికార్డ్ సంచలన విషయాలు వెల్లడించింది. దేశంలో అత్యాచార ఘటనల కన్నా వరకట్న మరణాలే అధికంగా ఉన్నాయని.. ప్రతి రోజు సగటున 19 మంది మహిళలు వరకట్న దాహానికి బలైపోతున్నారని ఎన్‌సీబీఆర్ వెల్లడించింది. దేశంలో వరకట్న నిషేధ చట్టం అమలులో ఉన్నా సరే దారుణాలు మాత్రం



ఆగడం లేదు. బ్యూరో వెల్లడించిన తాజా వివరాల ప్రకారం 2017-2022 సంవత్సరాల మధ్య దాదాపు ప్రతి ఏడాది భారత్‌లో 6,516 వరకట్న మరణాలు చోటుచేసుకుంటున్నాయి. రేప్, సామూహిక అత్యాచారం తరువాత హత్యకు గురై చనిపోయిన ఆడవారి కంటే ఈ మరణాలు 25 రెట్లు ఎక్కువ అని నివేదిక వెల్లడించింది. ఇదిలా ఉంటే 2024 సంవత్సరంలో నమోదైన 25,743 కేసుల్లో.. 4,383 కేసులు వరకట్న వేధింపుల మీద నమోదైనవే. అంటే మొత్తం నమోదైన కేసుల్లో 17 శాతం కేసులు వరకట్న వేధింపుల కేసులే ఉండటం గమనార్హం. వరకట్న వేధింపుల కేసుల విషయానికి వస్తే ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణాదిలో ఈ కేసుల సంఖ్య తక్కువగా ఉంది. అలానే నగరాల్లో కూడా వరకట్న వేధింపుల కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. దేశంలోని మొత్తం 19 నగరాల్లో ఢిల్లీలో అత్యధికంగా 30 శాతం వరకట్న వేధింపుల కేసులు నమోదవుతున్నాయి. ఆ తర్వాత స్థానాల్లో కాన్పూర్, బెంగళూరు, లక్నో, పాట్నా వంటి నగరాలు ఉన్నాయి. వరకట్న వేధింపులకు గురైన వారిలో ప్రతి మూడో మహిళ మరణిస్తున్నదని నివేదిక తెలిపింది.

బాధితులు చివరి వరకు కూడా న్యాయపరమైన సహాయాన్ని కోరడంలో వెనుకడుగు వేస్తుండటమే ఇందుకు కారణం. అలానే ఈ కేసుల్లో సత్వర న్యాయం లభించడం లేదు. వేలాది కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. బాధితులు కూడా ఈ కేసుల్లో న్యాయ సహాయం కోరడంలో వెనకడుగు వేస్తుండటం వల్ల చాలా వరకు కేసులు లెక్కలోకి రాకపోవడం మరో కారణం.

# సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం



సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. సీజేఐగా బాధ్యతలు చేపడుతున్న తొలి హర్యానా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు, అలాగే విదేశీ న్యాయ ప్రతినిధులు కూడా హజరయ్యారు. ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు దాదాపు 15 నెలలపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధా కృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి జగదీష్ దన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, రామ్మోహన్ నాయుడు, పీయూశ్ గోయల్ సహా పలువురు కేంద్రమంత్రులు, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. నేపాల్, భూటాన్, శ్రీలంక, మారిషస్, కెన్యా, మలేసియా, బ్రెజిల్ నుంచి దాదాపు 15 మంది విదేశీ ప్రతినిధుల బృందాలు, వారి కుటుంబ సభ్యులు సైతం హాజరయ్యారు. వారిలో ప్రధాన న్యాయమూర్తులు కూడా ఉన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశీ బృందం రానుండటం ఇదే తొలిసారి.



జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిస్సార్ జిల్లాలోని జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అదే ఏడాది హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన 1985లో పంజాబ్ హర్యానా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అలాగే 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు సేవలు అందించిన జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీ బిల్లుల విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ ఆలస్యంపై ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కూడా జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఉన్నారు. బ్రిటీష్ కాలం నాటి దేశద్రోహ చట్టాన్ని నిలిపివేస్తూ ఇచ్చిన తీర్పులో భాగస్వామిగా ఉన్న ఆయన ఈ చట్టం కింద కొత్తగా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయవద్దని తీర్పులో ఆదేశించారు. వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)లో భాగంగా ఈసీ తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను వెల్లడించాలని ఆదేశించిందిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. సుప్రీంకోర్టుతో పాటు అన్ని కోర్టుల బార్ అసోసియేషన్లలో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ఆయన ఆదేశించారు. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకాన్ని ఆయన సమర్థిస్తూ, అది రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని తీర్పు ఇచ్చారు. ప్రస్తుతం శాశ్వత సర్వీసుల్లో

మహిళా అధికారులను నియమించే పిటిషన్‌పైనా ఆయన వాదనలను వింటున్నారు.

అలాగే 1976 అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ మైనారటీ హోదాను పునఃసమీక్షించేందుకు మార్గాన్ని సుగమం చేస్తూ తీర్పు ఇచ్చిన ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. పెగాసస్‌పై విచారణ జరిపిన కేసులోనూ సూర్యకాంత్ భాగస్వామిగా ఉన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ల బిల్లుల ఆమోదంపై దాఖలైన పిటిషన్ల విచారణ ధర్మాసనంలో ఆయన ఉన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారం, మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం..

## సీజేఐగా నా ప్రాధాన్యతలు ఇవే: జస్టిస్ సూర్యకాంత్



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 5 కోట్లకు పైగా కేసుల పరిష్కారం, వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం దేశ అత్యున్నత న్యాయస్థానం అధిపతిగా తన రెండు ప్రాధాన్యతలని అన్నారు. న్యాయమూర్తులు, తీర్పులపై ఆన్‌లైన్ ట్రోలింగ్ తనను ఎప్పుడూ కలవరపెట్టలేదని తెలిపారు. న్యాయమైన విమర్శలు ఎల్లప్పుడూ ఆమోదయోగ్యమైనవని అభిప్రాయపడ్డారు. “నా మొదటి, అతి ముఖ్యమైన సవాల్ సుప్రీంకోర్టులోని పెండింగ్ కేసులు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో 90,000కి పైగా పెండింగ్ కేసులు ఉన్నాయి. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపైనే దృష్టి సారించడమే కాకుండా, హైకోర్టులు, జిల్లా కోర్టులు ఇలా దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులను కూడా పరిష్కరించాలనుకుంటున్నాను. కేసుల పెండింగ్ తర్వాత రెండో ప్రాధాన్యత అంశం మధ్యవర్తిత్వం. ఇది వివాద పరిష్కారం కోసం సులభమైన మార్గాలలో ఒకటి. వివాదాలను పరిష్కరించడంలో గేమ్ ఛేంజర్ కావొచ్చు” అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.



# మహిళలకు రాజకీయ న్యాయం దిశగా చారిత్రాత్మక అడుగు

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటన

"నూట ఆరు రాజ్యాంగ సవరణలలో, తాజా సవరణ మహిళలకు రాజకీయ న్యాయం దిశగా చారిత్రాత్మక అడుగు వేసింది. మన పార్లమెంటరీ వ్యవస్థలో మహిళా సాధికారతకు నాంది పలికిన రాజ్యాంగ సభలోని పదిహేను మంది మహిళా సభ్యులకు కూడా ఈ చట్టం నిజమైన నివాళి" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణం ఇంకా ముగియలేదని, అన్ని రంగాలలో మహిళల ప్రాతినిధ్యం ఇంకా వెనుకబడి ఉందని రాష్ట్రపతి అన్నారు. రాజ్యాంగం భారతదేశానికి నైతిక దిక్సూచిగా పనిచేస్తుందని, వలసవాద మనస్తత్వం నుండి దూరంగా ఉండాలని పౌరులను రాష్ట్రపతి కోరారు. "మన రాజ్యాంగ రూపకర్తలు మన వ్యక్తిగత, ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షించబడేలా చూసారు. ఈ రాజ్యాంగమే వలసవాద ఆలోచనను విడిచిపెట్టి, జాతీయవాద దృక్పథాన్ని అవలంబించాలని మనల్ని ప్రోత్సహిస్తుంది "అని ఆమె పేర్కొన్నారు.

పౌరులు తమ రాజ్యాంగ విధులను తెలుసుకోవాలని, బలమైన ప్రజాస్వామ్యానికి అవే పునాది అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ప్రజలను ఉద్దేశించి రాసిన లేఖలో, మొదటిసారి ఓటర్లు 18 ఏళ్లు నిండిన వారిని గుర్తించడం ద్వారా ఈ రోజును

జరుపుకోవాలని ఆయన విద్యా సంస్థలను ప్రోత్సహించారు. విధుల నిర్వహణ ద్వారా హక్కులు ఉద్భవిస్తాయనే మహాత్మా గాంధీ సూత్రాన్ని కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఈ మనస్తత్వం ఆధారంగా సామాజిక, ఆర్థిక పురోగతి ఏర్పడిందని కూడా ఆయన నొక్కి చెప్పారు. పౌరులకు వారి బాధ్యతలను గుర్తు చేస్తూ రాజ్యాంగం గౌరవం, సమానత్వం మరియు శ్రమకు అత్యధిక ప్రాముఖ్యతను ఇస్తుందని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాజ్యాంగ నిర్మాతలకు ప్రధాని మోదీ నివాళులర్పించారు, వారి దూరదృష్టి వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉందని మోదీ పేర్కొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అన్ని కోర్టులలో న్యాయ విధానంలో అంచనా వేయగల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ఇది సరైన సమయమని అన్నారు. సుప్రీంకోర్టులో ఇరవై ఐదు హైకోర్టులు లేదా బహుళ బెంచ్‌లు ఉన్నందున తలెత్తే ఊహించలేని మరియు విభేదాలను తగ్గించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. కోర్టు అధికార పరిధిలో పొందిక మరియు ఏకరూపతను ప్రోత్సహించడానికి ఏకరీతి జాతీయ న్యాయ విధానం మరియు సంస్థాగత చట్రాన్ని అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

"న్యాయం అనేది ఒంటరిగా శ్రావ్యమైన స్వరాలను ఉత్పత్తి చేసే వాయిద్యాల సమితిని పోలి ఉండకూడదు, కానీ కలిసి వాయించినప్పుడు అసంబద్ధమైన శబ్దాలను కలిగి ఉంటుంది. బదులుగా, మనం న్యాయపరమైన సింఫొనీ కోసం ప్రయత్నించాలి-అనేక స్వరాలు మరియు భాషలలో వ్యక్తీకరించబడిన ఒక లయ, కానీ ఒక సాధారణ రాజ్యాంగ స్కోరు ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది" అని పేర్కొన్నారు. రాజ్యాంగ సభలోని పదిహేను మంది మహిళా సభ్యులలో ఒకరైన బేగం ఐజాజ్ రసూల్‌ను ఉటంకిస్తూ "రాజ్యాంగం ఏ స్ఫూర్తితో పనిచేస్తుందో దాని ఆధారంగా నిర్ణయించబడుతుంది. ఇది అమలు చేసే విధానం మరియు పద్ధతి ద్వారా నిర్ణయించబడుతుందన్నారు. రాజ్యాంగం అమలులో అత్యంత పరివర్తనాత్మక పరిణామాలలో ఒకటి, మధ్యవర్తిత్వం ఆవిర్భావం మరియు న్యాయ పంపిణీ వ్యవస్థకు కేంద్ర స్తంభంగా ఉందని సిజెఐ కాంత్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయ సభలకు చెందిన పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మలయాళం, బోడో, కాశ్మీరీ, తెలుగు, నేపాలీ, పంజాబీ, ఒడియా, కాశ్మీరీ, అస్సామీ మరియు మరాఠీ అనే తొమ్మిది భాషలలో భారత రాజ్యాంగం డిజిటల్ ప్రతులను విడుదల చేశారు.

# ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం

## నవంబర్ 26 - భారత రాజ్యాంగ దినోత్సవం

ఎంతో విశిష్టత కలిగిన భారత రాజ్యాంగం - పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు.. సామాజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను ఒక దేశంగా, ఐక్యంగా కలిపి ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.




1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. అయితే 2015 నవంబర్ 26 నుంచి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్ళు, 22 భాగాలతో ఏర్పాటైన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. గత ఏడు దశాబ్దాలుగా జరిగిన మార్పుల్లో ప్రస్తుతం భారత రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు ఉన్నాయి. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రాగా.. ఆ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే అంతకన్నా రెండు నెలల ముందుగానే భారత రాజ్యంగ సభ.. రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనకు నాయకత్వం వహించారు. భారత రాజ్యాంగం మూలాలు 1935 నాటి భారత ప్రభుత్వ చట్టంలో ఉన్నాయి. ఇది సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా దేశ భవిష్యత్తును నిర్వచించడానికి సమగ్ర ఫ్రేమ్‌వర్క్ రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అయితే ఇందుకు సంబంధించి భారతదేశ



స్వాతంత్ర్యానికి కొన్ని నెలలముందు 1946 డిసెంబర్ 6న రాజ్యాంగ పరిషత్ ఆవిర్భావం జరిగింది. అప్పటి నుంచి 1949 నవంబర్ 26 వరకు రాజ్యాంగానికి ఒక రూపు తీసుకురావడానికి పెద్ద యుద్ధమే సాగింది. రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947లో ముసాయిదా కమిటీ ఏర్పడింది. ఇందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఏడుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీ రాజ్యాంగ తుది ప్రతిని రూపొందించింది. రెండు సంవత్సరాల వ్యవధిలో కమిటీ 11 సమావేశాలలో నిశితంగా చర్చలు జరిపింది. వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను, అభ్యంతరాలను సైతం స్వీకరించింది. రాజ్యాంగ రచన పూర్తి కావడానికి మొత్తం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందింది. ఆ తర్వాత 1950 జనవరి 26 భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలులోకి వచ్చింది. అయితే భారత రాజ్యాంగ దినోత్సవం అనేది 1950ల నుంచి జరుపుకోవడం లేదు.. దేశ ప్రజలలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహనను పెంపొందించడానికి సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నవంబర్ 26ను లా డేగా నిర్వహించింది. అయితే 2015 నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఆ ఏడాది అంబేద్కర్ 125వ జయంతి జరగడం.. రాజ్యాంగ విలువలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించడం మొదలుపెట్టింది. భారత రాజ్యాంగంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పొందుపరచబడ్డాయి. దేశంలోని ప్రతి పౌరునికి రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించేందుకే రాజ్యాంగ దినోత్సవ లక్ష్యం. ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత సూత్రాలను పటిష్టం చేస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ చేసిన కృషిని స్మరించుకునేందుకు ఉపయోగపడుతుంది.

# వరుస రోడ్డు ప్రమాదాలు వ్యవస్థల అసమర్థతకు తార్కాణం

## సుప్రీంకోర్టు ఆగ్రహం - తెలంగాణ, రాజస్థాన్‌లో జరిగిన దుర్ఘటనలపై సుమోటో విచారణ



దేశంలో వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు, వ్యవస్థలోని వైఫల్యాలకు నిదర్శనం కాదా? అని ప్రశ్నించింది. టోల్ వసూలు దేనికి, ప్రజల ప్రాణాలు తీయడానికేనా అంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రమాదాలపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ), కేంద్రంతోపాటు తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ, రాజస్థాన్‌లలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. విచారణ సందర్భంగా రోడ్ల నిర్వహణపై కీలక వ్యాఖ్యలు చేసింది. 'రోడ్ల పరిస్థితి దారుణంగా తయారైంది. నిర్వహణ లోపంతో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి. రెండు ప్రమాదాల్లో నలభై మంది చనిపోయారు. ఇది ముమ్మాటికీ అసమర్థకు పరాకాష్ఠ కాకపోతే మరేమిటి? ఇది సహించరాని, భరించలేని దారుణం' అని వ్యాఖ్యానించింది. తెలంగాణలో నవంబర్ 3న హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై 20 మంది మరణించిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. 'పత్రికల కథనాల ప్రకారం హైవేపై ఉన్న ఓ పెద్ద గుంతను తప్పించే ప్రయత్నంలోనే లారీ అదుపుతప్పి బస్సును ఢీకొట్టింది. ఇది వ్యవస్థ వైఫల్యం కాదా?' అని ప్రశ్నించింది. ఆ జాతీయ రహదారికి సంబంధించిన భద్రతా ప్రమాణాలు, నిర్వహణ, కాంట్రాక్టర్ల పనితీరుపై తక్షణమే ఆరా తీయాలని ఆదేశించింది. రాజస్థాన్‌లోని ఫలోడి వద్ద

18 మంది మృతికి అక్రమ దాబాలే కారణమని ధర్మాసనం అభిప్రాయపడింది. 'జాతీయ రహదారుల పక్కన గుర్తింపులేని అక్రమ దాబాలు వెలుస్తున్నాయి. ట్రక్కులు ప్రమాదకర రీతిలో వాటి పక్కనే నిలిపివేస్తున్నారు. దీనివల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని ఎలా నియంత్రిస్తారు?' అని ప్రశ్నించింది. ఈ రెండు జాతీయ రహదారులు విస్తరించి ఉన్న అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. వాటి పరిధిలోని అక్రమ దాబాలు, రోడ్ల వాస్తవ పరిస్థితి, కాంట్రాక్టర్ల నిర్వహణ నిబంధనలపై రెండు వారాల్లో సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించింది.

# పోలీస్ కస్టడీలో హింస, మరణాలు వ్యవస్థకే మచ్చ: సుప్రీంకోర్టు

పోలీస్ కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ' అని, దీనిని దేశం సహించదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు దానిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గడచిన 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టిన సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, కస్టడీ మరణాలను ఎవరూ సమర్థించరని, సమర్థించడానికి కూడా ప్రయత్నించలేరని అన్నారు. కస్టడీ మరణాలపై కేంద్రం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని కూడా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. "కేంద్రం ఈ కోర్టును ఎందుకు తేలికగా తీసుకుంటోంది?" అని జస్టిస్ విక్రమ్‌నాథ్ అడిగారు. దీనితో 'కోర్టును ఎవరూ తేలికగా తీసుకోలేరని' తుషార్ మెహతా బదులిస్తూ మూడు వారాల్లోగా కంప్లియెన్స్ అఫిడవిట్ దాఖలు చేస్తుందని చెప్పారు. '2025లో మొదటి ఎనిమిది నెలల్లో రాజస్థాన్‌లో పోలీస్ కస్టడీలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వాటిలో 7 ఘటనలు కేవలం ఉదయ్‌పూర్ డివిజన్‌లోనే జరిగినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. దీనితో సుప్రీంకోర్టు సెప్టెంబర్ నెలలో దీనిని సుమోటోగా స్వీకరించింది. వాస్తవానికి 2018లోనే సుప్రీంకోర్టు పోలీసు స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలను తనిఖీ చేయడానికి వీలుగా పోలీసు స్టేషన్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇక సుప్రీంకోర్టు మరో కేసు (2020 ఉత్తర్వులు) విషయంలో అమికస్ క్యూరీగా సుప్రీంకోర్టుకు సాయం చేస్తున్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు

కూడా విన్నది. ఈ క్రమంలోనే సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) సహా అన్ని దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. "కస్టడీలో హింస, మరణాలపై సమోటో రిట్ పిటిషన్‌పై 11 రాష్ట్రాలు మాత్రమే సమ్మతి అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా అఫిడవిట్‌లను దాఖలు చేయలేదు. ఇందులో యూనియన్ ఆఫ్ ఇండియా కూడా ఉంది" అని సర్వోన్నత న్యాయస్థానం తన ఉత్తర్వులో పేర్కొంది. అందుకే ఇంకా అఫిడవిట్లు దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మూడు వారాల సమయం మంజూరు చేస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఒకవేళ గడువులోగా అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, ఆ రాష్ట్రాల, యూటీల హోంశాఖలోని ప్రధాన కార్యదర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# తీర్పుల వివరాలన్నీ వెబ్‌సైట్లలో వెల్లడించాలి

## అన్ని రాష్ట్రాల హైకోర్టులను ఆదేశించిన సుప్రీంకోర్టు

న్యాయస్థానాలు ఇచ్చే తీర్పుల విషయంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల హైకోర్టులు తమతమ వెబ్‌సైట్లలో ఒక డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేసి, అందులో తీర్పుల వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. ఈ ఏడాది జనవరి 31 తర్వాత రిజర్వ్ చేసిన తీర్పులు, వెల్లడించిన తీర్పులు, అప్‌లోడ్ చేసిన తేదీలతో సహా డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. జార్ఖండ్ హైకోర్టు సహా పలు హైకోర్టులు సివిల్, క్రిమినల్ కేసుల్లో తుది వాదనలు పూర్తయిన తర్వాత కూడా ఏళ్ల తరబడి తీర్పులు ఇవ్వకపోవడాన్ని ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే తీర్పుల వివరాలన్నీ ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేసింది.

# పరస్పర సమ్మతితో శారీరక బంధం అత్యాచారం కిందికి రాదు

ప్రేమ బంధం పెళ్లికి దారి తీయని సందర్భాల్లో.. ప్రేమికుడిపై ప్రియురాలు రేప్ ఆరోపణలు చేయటం, కేసులు పెట్టటం వంటి ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ తరహా

కేసులపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇది నేర న్యాయవ్యవస్థను (క్రిమినల్ జస్టిస్‌ను) దుర్వినియోగం చేయటం కిందికే వస్తుందని స్పష్టం చేసింది. కొన్నేళ్లపాటు బంధం కొనసాగించి, పరస్పర అంగీకారంతో శారీరంగా సన్నిహితమైన తర్వాత.. రేప్ అని ఎలా ఆరోపించగలరని ప్రశ్నించింది. ఇటువంటి కేసుల్లో రేప్ అభియోగాలను నమోదు చేయటం వల్ల.. అత్యంత తీవ్ర నేరమైన రేప్‌ను అపహాస్యం చేసినట్లవుతుందని పేర్కొంది. ఎదుటి వ్యక్తి సమ్మతి లేకుండా లైంగికదాడి జరిపినప్పుడు మాత్రమే రేప్‌గా పరిగణించాలని స్పష్టం చేసింది. అయినప్పటికీ, ప్రేమ పేరుతో మోసగించిన నిజమైన కేసుల్లో చట్టం సున్నితంగా వ్యవహరించాల్సిందేనని తెలిపింది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి దాఖలు చేసిన కేసుపై ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. సదరు వ్యక్తితో మూడేళ్లుగా బంధం కొనసాగించిన ఓ మహిళ.. అతడి వల్ల గర్భం వచ్చిందని, దానిని విచ్ఛిత్తి చేసుకున్నానని, అతడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని పేర్కొంటూ.. అత్యాచార అభియోగాలతో కేసు పెట్టింది.

# చిన్నారుల మిస్సింగ్‌పై సుప్రీంకోర్టు ఆందోళన

ఇటీవలి కాలంలో పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్‌పై వస్తున్న వార్తలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై విచారణ సందర్భంగా పలు కీలక సూచనలు చేసింది న్యాయస్థానం. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సుప్రీంకోర్టు సూచించింది. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోరారు.

# పోక్సో కేసులో దోషికి శిక్ష రద్దుచేసిన సుప్రీంకోర్టు

పోక్సో కేసులో ఒక దోషికి విధించిన శిక్షను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు అరుదైన తీర్పునిచ్చింది. ఆ వ్యక్తి బాధితురాలినే వివాహం చేసుకోవడం.. ఓ బిడ్డ జన్మించడం.. వారు ప్రశాంత కుటుంబ జీవితాన్ని గడుపుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ నేరం

ప్రేమతో జరిగిందని.. కామంతో కాదని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద సంక్రమించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి నిందితుడి శిక్షను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది.

బాలికను కిడ్నాప్ చేసి.. లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి చెన్నై ట్రయల్ కోర్టు 2018లో పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును మద్రాస్ హైకోర్టులో నిందితుడు సవాల్ చేశాడు. బాధితురాలిని తాను వివాహం చేసుకున్నానని.. బిడ్డతో సంతోషంగా ఉన్నామని పేర్కొన్నాడు. అయితే మద్రాస్ హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేయడంతో నిందితుడు 2021లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. బాధితురాలు కూడా కోర్టు ముందు అఫిడవిట్ దాఖలు చేస్తూ.. తాను సదరు వ్యక్తితోనే జీవితాంతం కలిసి ఉండాలనుకుంటున్నట్లు స్పష్టం చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. నిందితుడికి విధించిన శిక్షను రద్దు చేసింది. భార్యాబిడ్డలను విడిచిపెట్టకుండా జీవితాంతం గౌరవంగా చూసుకోవాలని అతడికి షరతు విధించింది.



# పూర్వీకుల ఆస్తిలో గిరిజన మహిళలకు హక్కు

## సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన వేళ..

ఈ కేసు మరణించిన గోండ్ గిరిజన మహిళ ధైయా ఆస్తి వాదనలకు సంబంధించినది, ఆమె ఐదుగురు సోదరుల హక్కులు గుర్తించబడినప్పటికీ ఆమె హక్కులు తిరస్కరించబడ్డాయి. జూలై 17, 2025న, భారత సుప్రీంకోర్టు, ఛత్తీస్‌గఢ్‌లోని గోండ్ కమ్యూనిటీకి సంబంధించిన కేసులో, పూర్వీకుల ఆస్తిలో గిరిజన మహిళల హక్కులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు దాని నిర్దిష్ట సందర్భానికి మించి చాలా ముఖ్యమైన పరిణామాలను కలిగి ఉంటుంది.

క్రోడీకరించబడిన చట్టం లేదా ఆచారానికి సంబంధించిన స్పష్టమైన ఆధారాలు లేని "న్యాయం, సమానత్వం మరియు మంచి మనస్సాక్షి" సూత్రాన్ని వర్తింపజేస్తూ, ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (చట్టం ముందు అందరికీ సమానత్వాన్ని హామీ ఇస్తుంది)ను ప్రయోగిస్తూ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని పూర్వీకుల ఆస్తిలో గిరిజన మహిళ హక్కులను రెండు బెంచ్‌ల తీర్పు సమర్థించింది (రాంచరణ్ మరియు ఇతరులు VS సుఖ్‌రామ్ మరియు ఇతరులు). సంజయ్ కరోల్ మరియు జోయ్‌మల్య బాగ్చి ఇచ్చిన ఈ తీర్పు ఎలా వచ్చింది మరియు దాని చిక్కులు ఏమిటి?

ఈ కేసు మరణించిన గోండ్ గిరిజన మహిళ ధైయా ఆస్తి వాదనలకు సంబంధించినది, ఆమె ఐదుగురు సోదరుల హక్కులు గుర్తించబడినప్పటికీ ఆమె హక్కులు తిరస్కరించబడ్డాయి. ధైయా పిల్లలు వారి తల్లి తరపు తాత భజ్జు భజన్ గోండ్ పూర్వీకుల ఆస్తిలో ఆమె వాటా కోసం కేసు దాఖలు చేశారు, ప్రధానంగా వారు హిందూ సంప్రదాయాలను అనుసరిస్తున్నారనే కారణంతో మరియు ప్రస్తుత హిందూ చట్టం ప్రకారం వారి తల్లికి ఉమ్మడి ఆస్తిపై ఆమె సోదరుల మాదిరిగానే సమాన హక్కులు ఉన్నాయి.

ఈ కేసు 2023లో సుప్రీం కోర్టుకి అప్పీల్‌పై వచ్చింది, ట్రయల్ కోర్టు, ఫస్ట్ అప్పీలేట్ కోర్టు మరియు హైకోర్టుల ద్వారా వెళ్ళిన తర్వాత, అవన్నీ ఈ వాదనను తిరస్కరించాయి.

సుప్రీంకోర్టు తీర్పు పత్రంలో అందించిన నేపథ్య సమాచారం ప్రకారం, 1992లో ధాయియా వారసులు (రామ్ చరణ్ మరియు ఇతరులు) ట్రయల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. కానీ కుమార్తె పూర్వీకుల ఆస్తిని పొందవచ్చని గోండ్ ఆచారం లేదా గుర్తింపు పొందిన హిందూ ఆచారాలను అనుసరించే కుటుంబం యొక్క ఎటువంటి ఆధారాలు సమర్పించబడలేదనే కారణంతో తిరస్కరించబడింది.

మొదటి అప్పీలేట్ కోర్టు (తరువాత కేసు అప్పీల్‌కు వెళ్లింది) 2008లో తన తీర్పులో ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. అప్పీలుదారు/వాది 2009లో ఛత్తీస్‌గఢ్ హైకోర్టుకు అప్పీలు చేసుకున్నారు, 2022 తీర్పులో కూడా ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది - ఒక మహిళా వారసుడు ఆచారం ద్వారా పూర్వీకుల ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు కలిగి ఉన్నాడనే దానికి లేదా కుటుంబం హిందూ సంప్రదాయాలను స్వీకరించిందనే దానికి ఎటువంటి ఆధారాలు సమర్పించబడలేదని పేర్కొంది. అన్నిటికంటే ముఖ్యంగా, ఆచారానికి సంబంధించిన ఆధారాలు లేనప్పుడు, “న్యాయం, సమానత్వం మరియు మంచి మనస్సాక్షి” అనే సూత్రం ప్రబలంగా ఉండాలని న్యాయవాది చేసిన విజ్ఞప్తిని కూడా హైకోర్టు తిరస్కరించింది. ఆ తర్వాత కేసు సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లింది.

ఒక విషయంలో సుప్రీంకోర్టు దిగువ కోర్టులతో ఏకీభవించింది కానీ ఇతర అంశాలపై తీవ్రంగా విభేదించింది. 1956 హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 2(2) షెడ్యూల్డ్ తెగలకు దాని వర్తింపును నిస్సందేహంగా మినహాయించినందున, హిందూ చట్టం అమలులోకి రాదని మొదట వాదించింది. ఇది 2022లో (కమ్లా నేతి vs ప్రత్యేక భూసేకరణ అధికారి మరియు ఇతరులు)తో సహా మునుపటి సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఉంది.

గోండు ఆచారాలు తల్లిదండ్రుల ఆస్తిపై మహిళల వారసత్వ హక్కులపై మౌనంగా ఉన్న చోట, మహిళలకు వాటా నిరాకరించడానికి అనుమానం అనుకూలంగా ఉండకూడదని ఎస్సీ వాదించింది. బదులుగా, న్యాయమూర్తులు వాదనకు ఆసక్తికరమైన మలుపును ఇస్తూ, మహిళలకు అనుకూలంగా ఉండే ఆచారం ఉందని వాది నిరూపించాల్సిన అవసరం లేకుండా, మహిళలు ఆచారం ద్వారా ఆస్తిని వారసత్వంగా పొందే అర్హత లేదని ప్రతివాదులు నిరూపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

“ఒక సమాజం యొక్క ఏదైనా ప్రత్యేక చట్టాన్ని లేదా ఆచారాన్ని ఇరువైపులా అమలులోకి తీసుకురావడం సాధ్యం కానందున, ఇప్పుడు మనం హైకోర్టు ముందు ముందుకు వచ్చిన వాదనను, అంటే న్యాయం, సమానత్వం మరియు మంచి మనస్సాక్షి

సూత్రాన్ని పరిశీలించడం ప్రారంభిస్తాము" (పేరా 15) అనే వాదనలో సుప్రీంకోర్టు తీర్పులో అత్యంత తీవ్రమైన మార్పు ఉంది. మహిళా వారసుల ఆస్తి హక్కులను సమర్థించిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు విచారించిన కేసుతో సహా, ఈ సూత్రాన్ని వర్తింపజేసిన అనేక గతంలోని కేసులను ఉదహరిస్తూ, సుప్రీంకోర్టు ధైయా మరియు ఆమె వారసులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

దాని వాదనలలో రెండు గమనించదగ్గవి: మొదటిది, "చట్టంలో నిర్దేశించకపోతే తప్ప, స్త్రీ వారసుడికి ఆస్తిలో హక్కు నిరాకరించడం లింగ విభజన మరియు వివక్షను మరింత తీవ్రతరం చేస్తుంది, దీనిని చట్టం తొలగించాలి" (పేరా 27). రెండవది, "ఆచారం నిశ్శబ్దంగా ఉన్నప్పుడు, ధైయాకు ఆమె తండ్రి ఆస్తిలో వాటాను నిరాకరించడం, ఆమె సోదరులతో లేదా ఆమె చట్టబద్ధమైన వారసులతో వారి బంధువుతో సమానత్వం పొందే హక్కును ఉల్లంఘించడమే అవుతుంది " (పేరా 28).

అందువల్ల సుప్రీంకోర్టు ఇలా తీర్పు చెప్పింది: "న్యాయం, సమానత్వం మరియు మంచి మనస్సాక్షి సూత్రాలకు అనుగుణంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 యొక్క విస్తృత ప్రభావంతో పాటు, అప్పీలుదారు-వాదిదారులు, ధైయా యొక్క చట్టపరమైన వారసులుగా, ఆస్తిలో వారి సమాన వాటాకు అర్హులు అని మేము దృఢంగా భావిస్తున్నాము" (పేరా 29).

చట్టపరమైన సంస్కరణలకు విస్తృత ప్రభావాలు

పరిశీలించి చూస్తే ఈ తీర్పు యొక్క చిక్కులు ధైయా కేసును మించి ఉన్నాయి. న్యాయం, సమానత్వం మరియు మంచి మనస్సాక్షి సూత్రాలు మరియు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ఆధారంగా, సుప్రీంకోర్టు తీర్పు షెడ్యూల్డ్ తెగ మహిళలకు కుటుంబ ఆస్తిలో కుమార్తెలు (మరియు వారి వారసులు) కుమారుల (మరియు వారి వారసుల) హక్కులతో సమానంగా హక్కులను ఇవ్వడానికి ఒక ఉదాహరణను నిర్దేశిస్తుంది. ఈ విధంగా ఈ తీర్పు భారతదేశంలోని అన్ని గిరిజన మహిళలకు లింగ సమాన వారసత్వ హక్కులను విస్తరించడానికి ప్రమాణంగా మారవచ్చు.

